Truth of News
RNI NO : APTEL/25/A0239

# సూర్య వాస్తవం

http://www.suryavastavam.in
చీఫ్ ఎడిటర్ : మొఘల్ ఇర్షాద్ బేగ్

సంపుటి: 01 | చిత్తూరు | సంచిక : 202 | మంగళవారం 12 జనవరి 2026 | పేజీలు : 9 | వెల రూ.6.50

Circulated from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi




IRS PUBLICATIONS
irspublications12@gmail.com

# ఇస్రో రాకెట్ ప్రయోగం విఫలం

- సమస్యను విశ్లేషిస్తున్న ఇస్రో శాస్త్రవేత్తలు
- నిర్ణీత సమయానికి నింగికెగిరిన పీఎస్ఎల్వీ-- సీ62
- రెండు దశల పాటు సాఫీగా సాగిన రాకెట్ ప్రయాణం




సూళ్లూరు పేట - సూర్య వాస్తవం

భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) చేపట్టిన రాకెట్ ప్రయోగం విఫలమైంది. తొలి రెండు దశల్లో సాఫీగా సాగిన రాకెట్.. మూడో దశలో గతి తప్పింది. సోమవారం ఉదయం 10.18 గంటలకు శ్రీహరికోట అంతరిక్ష కేంద్రం నుంచి పీఎస్ఎల్వీ-- సీ62 రాకెట్ నింగికెగిరింది. 18 నిమిషాల ప్రయాణం తర్వాత ఉపగ్రహాలను కక్ష్యలోకి చేర్చాలి. అయితే, సాంకేతిక సమస్య వల్ల

- మిగతా 2లో..

## మన జెన్-జెడ్‌లో ఎంతో
# సృజనాత్మకత నిండి ఉంది

- 'వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్ణ ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ
- వివేకానందుడి జీవితం, బోధనల నుంచి స్ఫూర్తితో ఈ వేదికను ప్రారంభించినట్లు వెల్లడి
- యువత కోసం కేంద్ర ప్రభుత్వం అనేక పథకాలు ప్రవేశపెట్టిందని వెల్లడి



న్యూఢిల్లీ - సూర్య వాస్తవం :

నేను ముఖ్యమంత్రిగా ఉన్నా, ప్రధానమంత్రిగా ఉన్నా దేశ యువతపై తనకు ఎప్పుడూ మంచి విశ్వాసం ఉంటుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. మన జెన్-జెడ్ తరం సృజనాత్మకతతో నిండి ఉందని ఆయన ప్రశంసించారు. 'వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్ణ

- మిగతా 2లో..

## తల్లిదండ్రులను పట్టించుకోని
# ఉద్యోగుల జీతాల్లో 10 శాతం కోత

- సీఎం రేవంత్ రెడ్డి ప్రకటన - కన్నవారిని పట్టించుకోకపోతే జీతంలో కోత
- ఆ మొత్తాన్ని నేరుగా వారి తల్లిదండ్రుల బ్యాంకు ఖాతాల్లో జమ
- త్వరలో కొత్త చట్టం తీసుకురాబోతున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటన

హైదరాబాద్ - సూర్య వాస్తవం

వృద్ధులైన తల్లిదండ్రులు తమ పిల్లలపై చేసే ఫిర్యాదులను తీవ్రంగా పరిగణించాలని ఆదేశం తెలంగాణ ప్రభుత్వం మరో సంచలన నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో కన్న తల్లిదండ్రుల బాగోగులు చూడని ప్రభుత్వ ఉద్యోగులపై కఠినంగా వ్యవహరించాలని నిర్ణయించింది. అలాంటి ఉద్యోగుల జీతంలో 10 శాతం కోత విధించి, ఆ మొత్తాన్ని నేరుగా వారి తల్లిదండ్రుల బ్యాంకు ఖాతాల్లో జమ చేసేలా త్వరలోనే ఒక ప్రత్యేక చట్టం తీసుకురాబోతున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. వృద్ధులైన తల్లిదండ్రులు తమ పిల్లలపై చేసే ఫిర్యాదులను తీవ్రంగా పరిగణించాలని ఆయన అధికారులను ఆదేశించారు. సోమవారం నాడు దివ్యాంగులకు ఉచితంగా ఉపకరణాలు పంపిణీ చేసే కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి ఈ కీలక



ప్రకటనలు చేశారు. ఈ సందర్భంగా రెట్రోఫిట్టెడ్ వాహనాలు, బ్యాటరీ ట్రైసైకిళ్లు, వీల్‌చైర్లు, ల్యాప్‌టాప్‌లు, వినికిడి పరికరాలు వంటివి పంపిణీ చేశారు. ఈ కొత్త పథకానికి ప్రభుత్వం రూ. 50 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. అలాగే, వయోవృద్ధుల కోసం 'ప్రణామ్' పేరుతో డేకేర్

- మిగతా 2లో..

## పోలవరం ప్రాజెక్టులో మిగిలిన నీటిని
# తెలంగాణ వినియోగించుకోవచ్చు

- సీఎం చంద్రబాబు కీలక వ్యాఖ్యలు
- తెలంగాణ ప్రాజెక్టులు కట్టినప్పుడు తాను వ్యతిరేకించలేదని వెల్లడి
- నల్లమలసాగర్ ప్రాజెక్టుతో ఎవరికీ నష్టం లేదన్న చంద్రబాబు
- సచివాలయంలో మంత్రులు, కార్యదర్శులతో సమీక్ష

అమరావతి- సూర్య వాస్తవం

పోలవరంలో మిగిలిన నీటిని తెలంగాణ రాష్ట్రం కూడా వినియోగించుకునే అవకాశం ఉంటుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రాజెక్టులు నిర్మించినప్పుడు తాను ఎప్పుడూ అడ్డు చెప్పలేదని ఆయన స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ సచివాల యంలో ఆయన మంత్రులు, కార్యదర్శులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, నల్లమలసాగర్ ద్వారా రాయలసీమ ప్రాంతంతో పాటు ప్రకాశం జిల్లాలోని పలు ప్రాంతాలకు నీరు అందించే అవకాశం ఉంటుందని అన్నారు. ఈ ప్రాజెక్టుతో ఎవరికీ నష్టం ఉండదని స్పష్టం చేశారు. ఎగువ నుంచి విడుదల చేసిన నీటిని పోలవరం నుంచి నల్లమల సాగర్‌కు తరలించి వాడుకుంటే తప్పేమిటని ప్రశ్నించారు. పోలవరంలో మిగిలిన నీటిని తెలంగాణ కూడా వినియోగించుకోవచ్చని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల ఆశలను తాము నిలబెట్టామని, వారిలో విశ్వాసాన్ని కల్పించామని ఆయన అన్నారు. 2025 సంవత్సరం మంచి ఫలితాలను ఇచ్చిందని చెప్పారు. విధ్వంసమైన వ్యవస్థల నుంచి సుపరిపాలనను గాడిలో పెట్టామని అన్నారు. సూపర్‌సిక్స్ ద్వారా సంక్షేమం, అభివృద్ధిని వేగవంతం చేసినట్లు తెలిపారు. ఈ సంవత్సరం కూడా మరింత కష్టించి పనిచేద్దామని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా అమలు చేసిన



పథకాలు, వాటి ద్వారా లబ్ధి పొందిన వివరాలను ఆయన పేర్కొన్నారు.

రాజధాని అమరావతిని గతంలో శ్మశానం, ఎడారి అని హేళన చేశారని, కానీ ఇప్పుడు అది ఒక స్ఫూర్తిదాయక ప్రాజెక్టు అని ఆయన అన్నారు. అభివృద్ధిలో రైతులను భాగస్వాములను చేస్తున్నామని అన్నారు. పోలవరం అద్భుతమైన ప్రాజెక్టు అని, అది పూర్తయితే

- మిగతా 2లో..

## గడ్కరీ వేగం అందరికీ తెలుసు...

- ఆయన నాయకత్వంలో ఈ రికార్డు గర్వకారణం: సీఎం చంద్రబాబు
- బెంగళూరు-విజయవాడ కారిడార్‌కు 4 గిన్నిస్ రికార్డులు
- 5 రోజుల్లో 52 కి.మీ. 6 లేన్ల రహదారి నిర్మించి అరుదైన ఘనత
- కేంద్ర మంత్రి గడ్కరీ, నిర్మాణ సంస్థకు సీఎం చంద్రబాబు అభినందనలు- అమరావతి-బెంగళూరు రోడ్డుగా పేరు పెట్టాలని ముఖ్యమంత్రి సూచన



2లో

సూర్య వాస్తవం దినపత్రికలోని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి

## బెంగళూరు-విజయవాడ కారిడార్‌కు
# నాలుగు గిన్నిస్ రికార్డులు

### 5 రోజుల్లో 52 కి.మీ. 6 లేన్ల రహదారి నిర్మించి అరుదైన ఘనత

శ్రీ సత్య సాయి బ్యూరో - సూర్య వాస్తవం

శ్రీ సత్య సాయి జిల్లాలో బెంగళూరు - కడప -విజయవాడ ఎకనామిక్ కారిడార్ నిర్మాణ పనుల్లో గిన్నిస్ రికార్డులు సాధించిన సందర్భంగా... సోమవారం నల్లమాడ మండల సమీపంలో జాతీయ రహదారి 544జి పక్కన నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర ఆర్ అండ్ బి శాఖామంత్రి బిసి జనార్దన్ రెడ్డి, ఎంపీ బీకే పార్థసారథి, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పాల్గొన్నారు. ఇందులో భాగంగా అమరావతి నుంచి వర్చువల్‌గా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, నాగపూర్ నుంచి కేంద్ర రహదారులు రవాణా మంత్రిత్వ శాఖ మంత్రి నితిన్ గడ్కరీ పాల్గొన్నారు. గతంలో రహదారి నిర్మాణ విభాగంలో ఒక ఇండియా బుక్ ఆఫ్ రికార్డు మరియు ఒక గిన్నిస్ బుక్




ఆఫ్ రికార్డు సాధించిన రాజ్ పథ్ ఇన్ఫ్రా కాన్ ప్రయివేట్ లిమిటెడ్ వారు మరో మారు అదే విభాగంలో నాలుగు గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులను సాధించి మరో మారు చరిత్ర సృష్టించారు. ఈ క్రమంలో గతంలో తాము సాధించిన గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డును తామే బద్దలు కొట్టడం విశేషం. క్రింద పేర్కొన్న నాలుగు అంశాలలో రాజ్ ఫత్ ఇన్ఫ్రాటెక్ ప్రయివేట్ లిమిటెడ్ వారు నేషనల్ హైవేస్ అథరిటీ ఆఫ్ ఇండియా పర్యవేక్షణలలో నాలుగు గన్నిస్ రికార్డులను సాధించారు. 24 గంటల్లో 28.89 లేన్ కిలోమీటర్ల మేర నిరంతరాయంగా బిటుమినస్ కాంక్రీట్ వేయడంలో రికార్డు సాధించారు. 24 గంటల్లో అత్యధికంగా 10,655 మెట్రిక్ టన్నుల

- మిగతా 2లో..



## యువత దుర్భర పరిస్థితులు చూస్తుంటే
# బాధగా ఉంది

- కూటమి ప్రభుత్వంపై విమర్శలు గుప్పించిన జగన్
- ఈ ప్రభుత్వంలో యువత భవిష్యత్తు ప్రమాదంలో పడుతోందని వ్యాఖ్య

అమరావతి- సూర్య వాస్తవం

జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి ఎక్స్ వేదికగా కీలక వ్యాఖ్యలు చేశారు. స్వామి వివేకానంద ఆలోచనలను ఆయన ప్రస్తావిస్తూ... యువత ఏకాగ్రత, లక్ష్యంతో కృషి చేస్తే దేశం బలపడుతుందని

- మిగతా 2లో..

# ఇస్రో రాకెట్ ప్రయోగం విఫలం

(మొదటిపేజీ తరువాయి)

రాకెట్ తో సంబంధాలు తెగిపోయాయని ఇస్రో ఛైర్మన్ వి. నారాయణన్ వెల్లడించారు. సమస్యకు గల కారణాలను విశ్లేషిస్తున్నామని, త్వరలోనే పూర్తి వివరాలను వెల్లడిస్తామని ఆయన పేర్కొన్నారు. దేశ రక్షణ రంగానికి అత్యంత కీలకమైన 'ఈఓఎస్-ఎన్1' లేదా 'అన్వేష' ఉపగ్రహంతో పాటు భారత్, యూకే, థయ్‌లాండ్, బ్రెజిల్, స్పెయిన్, నేపాల్ తదితర దేశాలకు చెందిన మరో 14 చిన్న ఉపగ్రహాలను కూడా ఈ రాకెట్ మోసుకెళ్లింది. అత్యంత కీలకమైన 'అన్వేష' ఉపగ్రహాన్ని కక్ష్యలో ప్రవేశపెట్టేందుకు చేపట్టిన రాకెట్ ప్రయోగం విఫలం కావడంతో ఇస్రో శాస్త్రవేత్తల్లో నిరాశ వ్యక్తమవుతోంది. కాగా, 2025 మే 18న ప్రయోగించిన పీఎస్ఎల్వీ - సీ61 రాకెట్ ప్రయోగం కూడా ఇదేవిధంగా మూడో దశలోనే విఫలమైంది. ఈ ప్రయోగంలో జరిగిన తప్పొప్పులను నిశితంగా పరిశీలించి, పొరపాట్లను సరిదిద్దుకున్నాక చేపట్టిన తాజా ప్రయోగం కూడా ఫెయిలైంది.

# మన జెన్-జెడ్‌లో ఎంతో సృజనాత్మకత నిండి ఉంది

(మొదటిపేజీ తరువాయి)

ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, వివేకానందుడి జీవితం, బోధనల నుంచి స్ఫూర్తి పొంది 'వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్ణ వేదికను స్థాపించినట్లు తెలిపారు. వినూత్న ఆలోచనలు, లక్ష్యాలు, ఉత్సాహంతో దేశ నిర్మాణంలో జెన్-జెడ్ ముందు వరుసలో ఉందని ఆయన పేర్కొన్నారు. గత దశాబ్ద కాలంలో యువత కోసం కేంద్ర ప్రభుత్వం అనేక పథకాలను తీసుకువచ్చిందని చెప్పారు. ఈ క్రమంలోనే దేశంలో స్టార్టప్ విప్లవం ఊపందుకుందని అన్నారు. గత దశాబ్ద కాలంలో ప్రారంభించిన సంస్కరణల పరంపర ఇప్పుడు సంస్కరణల ఎక్స్‌ప్రెస్‌గా మారిందని, వీటికి కేంద్ర బిందువు యువతే అని ఆయన స్పష్టం చేశారు.

దేశ యువతకు, కేంద్ర ప్రభుత్వానికి మధ్య భాగస్వామ్యాన్ని సులభతరం చేయడానికి 'వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్ణ వేదికను రూపొందించారు. ఈ నెల 9 నుంచి 12 వరకు నిర్వహించిన 'వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్ణ కార్యక్రమాల్లో దేశవ్యాప్తంగా 50 లక్షల మందికి పైగా యువత పాల్గొన్నారు.

# పోలవరం ప్రాజెక్టులో మిగిలిన నీటిని తెలంగాణ వినియోగించుకోవచ్చు

(మొదటిపేజీ తరువాయి)

దక్షిణ భారతదేశంలో ఏ రాష్ట్రం కూడా మనతో పోటీ పడలేదని అన్నారు. త్వరలో భోగాపురం విమానాశ్రయాన్ని జాతికి అంకితం చేస్తామని చంద్రబాబు అన్నారు. విశాఖ స్టీల్?అబశ్రీశ్రీ ప్లాంటును కేంద్ర ప్రభుత్వం సహకారంతో కాపాడుకున్నట్లు చెప్పారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల సెంటిమెంట్ అని స్పష్టం చేశారు. దేశంలోకి వచ్చిన విదేశీ పెట్టుబడుల్లో 25 శాతం ఆంధ్రప్రదేశ్‌కే వచ్చాయని అన్నారు. పెట్టుబడులకు కేంద్రంగా ఆంధ్రప్రదేశ్ మారిందని అన్నారు.

# గడ్కరీ వేగం అందరికీ తెలుసు...

**- ఆయన నాయకత్వంలో ఈ రికార్డు గర్వకారణం: సీఎం చంద్రబాబు**
**- బెంగళూరు-విజయవాడ కారిడార్‌కు 4 గిన్నిస్ రికార్డులు**
**- 5 రోజుల్లో 52 కి.మీ. 6 లేన్ల రహదారి నిర్మించి అరుదైన ఘనత**
**- కేంద్ర మంత్రి గడ్కరీ, నిర్మాణ సంస్థకు సీఎం చంద్రబాబు అభినందనలు**
**- అమరావతి-బెంగళూరు రోడ్డుగా పేరు పెట్టాలని ముఖ్యమంత్రి సూచన**

అమరావతి- సూర్య వాస్తవం

బెంగళూరు-విజయవాడ ఎకనామిక్ కారిడార్ నిర్మాణంలో నాలుగు గిన్నిస్ ప్రపంచ రికార్డులు సాధించడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. ఈ ఘనత సాధించిన ప్రతి ఒక్కరినీ ఆయన అభినందించారు. మంత్రులు, కార్యదర్శులు, జిల్లా కలెక్టర్లతో కలిసి ఈ విజయోత్సవ కార్యక్రమంలో వర్చువల్‌గా పాల్గొన్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. "కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ పనిచేసే వేగం, సామర్థ్యం దేశంలో అందరికీ తెలుసు. ఆయన నాయకత్వంలో ప్రపంచస్థాయి రికార్డు సాధించడం గర్వకారణం," అని కొనియాడారు. వేగంగా, అత్యంత పొడవైన 6 లేన్ల బిటుమిన్ రహదారిని నిర్మించి గిన్నీస్ రికార్డు సాధించిన రాజ్ పథ్ ఇన్ ఫ్రా కామ్ సంస్థను ప్రత్యేకంగా అభినందించారు. జనవరి 6 నుంచి 11వ తేదీ వరకు కేవలం ఐదు రోజుల్లో ఏకబిగిన 52 కిలోమీటర్ల మేర 6 లేన్ల రహదారిని నిర్మించారని, అదేవిధంగా నిరంతరాయంగా 10,655 మెట్రిక్ టన్నుల బిటుమిన్ కాంక్రీట్‌ను వేసి మరో ప్రపంచ రికార్డు నెలకొల్పారని వివరించారు. దీంతో పాటు 84.4 కిలోమీటర్ల నాలుగు లేన్ల రహదారి నిర్మాణ రికార్డును కూడా తిరగరాసినట్లు పేర్కొన్నారు. అమరావతి నుంచి బెంగళూరుకు నేరుగా నిర్మించ తలపెట్టిన రహదారికి 'అమరావతి-బెంగళూరు రోడ్డు'గా పేరు పెట్టాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. బృందంగా పనిచేసి ఈ విజయాన్ని అందుకున్న అందరికీ మరోసారి అభినందనలు తెలియజేశారు.

# యువత దుర్భర పరిస్థితులు చూస్తుంటే బాధగా ఉంది

(మొదటిపేజీ తరువాయి)

వివేకానంద నమ్మారని వివరించారు. కానీ ఆంధ్రప్రదేశ్‌లో యువత మాత్రం ఆ ఆశయానికి భిన్నంగా ఎదుర్కొంటున్న దుర్భర పరిస్థితులు చూస్తుంటే బాధగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత 8 త్రైమాసికాలకు ఫీజు రీయింబర్స్‌మెంట్లు చెల్లించలేదని, రూ.4,900 కోట్ల విద్యా దీవెన, రూ.2,200 కోట్ల వసతి దీవెన బకాయిలు పేరుకుపోయాయని జగన్ విమర్శించారు. మేనిఫెస్టోలో వాగ్దానం చేసిన... నెలకు రూ.3,000 నిరుద్యోగ భృతి కూడా రెండు సంవత్సరాలుగా చెల్లించకుండా మోసం చేస్తున్నారని మండిపడ్డారు. ఆన్‌లైన్ సర్టిఫికేషన్ కోర్సులు నిలిపివేయడం వల్ల యువత నైపుణ్యాలు పెంచుకునే అవకాశాలు కూడా దూరమవుతున్నాయని ఆయన అన్నారు. ఈ పాలనలో యువత భవి ష్యత్తు ప్రమాదంలో పడుతోందని, చంద్రబాబు యువతకు వెన్నుపోటు పొడిచారని జగన్ విమ ర్శించారు. ఇకనైనా మేల్కొని యువతకు అవసరమైన సహకారం అందించాలని ప్రభుత్వానికి సూచించారు.

# బెంగళూరు-విజయవాడ కారిడార్‌కు నాలుగు గిన్నిస్ రికార్డులు



(మొదటిపేజీ తరువాయి)

బిటుమినస్ కాంక్రీట్‌ను నిరంతరాయంగా వేయడంలో రికార్డు సాధించినట్లు తెలిపారు. 156 సింగిల్ లేన్ కిలోమీటర్ల మేర నిరంతరాయంగా రహదారి నిర్మాణం చేయడంలో రికార్డు సాధించారు. ఇలా సాధించిన ఈ రికార్డులను ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో లండన్ గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులు న్యాయ నిర్ణేత నవీన్ పటేల్... ప్రత్యక్షంగా కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ఆర్ అండ్ బి శాఖామాత్యులు బీసీ జనార్దన్ రెడ్డి, ఎంపీ బీకే పార్థసారథి, శాసన సభ్యురాలు పల్లె సింధూర రెడ్డి మరియు వర్చువల్ గా కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కేంద్ర మంత్రి నితిన్ గడ్కరి సమక్షంలో గిన్నిస్ రికార్డులను ప్రకటించారు. ఈ రికార్డు ప్రతులను మంత్రి జనార్దన్ రెడ్డి ఆధ్వర్యంలో రాజ్ పథ్ ఇన్ఫ్రాకాన్ ప్రయివేట్ లిమిటెడ్ నిర్మాణ సంస్థ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ జగదీష్ కదం కు అందజేశారు.

ఈ కార్యక్రమంలో వర్చువల్‌గా పాల్గొన్న.. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ, రాజ్‌పథ్ ఇన్‌ఫ్రాకాన్ ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌ను సాధించడంలో నేషనల్ హైవేస్ అథరిటీ చేసిన అద్భుతమైన పనిని ప్రశంసించారు. "గతంలో గిన్నిస్ రికార్డు అంటే ప్రజలు జర్మనీ, జపాన్, అమెరికా వంటి దేశాల గురించి మాట్లాడేవారు, కానీ ఇప్పుడు భారతదేశం ఈ రకమైన విజయాల ద్వారా ప్రపంచానికి తన సాంకేతిక నైపుణ్యాన్ని చాటి చెబుతోంది" అని ఆయన అన్నారు. దేశ నిర్మాణంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తుందని, భారత ప్రభుత్వంతో కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉందని ఆయన హామీ ఇచ్చారు. అలాగే మంత్రులు కార్యదర్శులు జిల్లా కలెక్టర్లు అందరితో కలిసి ఉమ్మడి విజయంలో వర్చువల్ గా పాల్గొంటున్నాం. బృందంగా పనిచేసే విజయం సాధించిన అందరికీ అభినందనలు తెలియజేస్తున్నాను అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

కార్యక్రమంలో కేంద్ర రహదారి రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ మాట్లాడుతూ..., శ్రీ భగవాన్ సత్యసాయి పుణ్యభూమిలో ఈ నాలుగు రికార్డులను సాధించడంలో పాలుపంచుకున్న ప్రతి ఒక్కరికీ ఆయన శుభాకాంక్షలు తెలిపారు. నాణ్యతలో రాజీ పడకుండా పనులను వేగవంతం చేయడానికి రహదారి నిర్మాణంలో సరికొత్త సాంకేతికతలను ఉపయోగిస్తున్నట్లు ఆయన వివరించారు. కార్యక్రమంలో ఆర్ అండ్ బి శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ... 4 గిన్నిస్ రికార్డులకు వేదికగా పుట్టపర్తి నిలవడం గర్వకారణం అన్నారు. దేశ రహదారుల రంగాన్ని సరికొత్త దిశలో నడిపిస్తు..మౌలిక సదుపాయాల కల్పనకి కేంద్ర మంత్రి నితిన్ గడ్కరి ప్రాణం పోస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంపై గడ్కరీజీ చూపిస్తున్న ప్రత్యేక శ్రద్ధకు రాష్ట్రం తరఫున కృతజ్ఞతలు. సత్యసాయి కొలువైన పుట్టపర్తిలో శత జయంతోత్సవాల వేళ.. గిన్నిస్ రికార్డులు సాధించడం నిజంగా దైవ సంకల్పమే. రహదారి నిర్మాణంలో ఏక కాలంలో 4 గిన్నిస్ రికార్డులు సాధించే ప్రయత్నాలకు రాజపథ్ ఇన్ ఫ్రా కాన్ సంస్థ శ్రీకారం చుట్టడం, ఇందుకు పుట్టపర్తి, ఆంధ్రప్రదేశ్ వేదిక కావడం గర్వకారణం. చీఎ 544 + బెంగళూరు - విజయవాడ ఎకనామిక్ కారిడార్ లో 7 రోజుల్లో 52 కి.మీ రహదారి నిర్మాణం చేపట్టి రికార్డు సృష్టించడం అసాధారణ విషయం. రాజ్ ఫధ్ ఇన్ఫ్రాకాన్ సంస్థ ప్రతినిధులు, చీనాూ× ఉన్నతాధికారుల పనితీరును మంత్రి ప్రశంసించారు. కేవలం రికార్డుల కోసం కాదు, రోడ్ల నిర్మాణంలో దేశ ఇంజినీరింగ్ సామర్థ్యాన్ని ప్రపంచానికి సాటి చెప్పిన క్షణమిది. ఈ హైవే పూర్తయితే బెంగళూరు -- విజయవాడ మధ్య ప్రయాణ సమయం గణనీయంగా తగ్గుతుంది.. రాష్ట్రంలో పరిశ్రమలకు, లాజిస్టిక్స్‌కు ఊతం లభిస్తుంది. వినూత్న విధానాలు, కొత్త ఆవిష్కరణలకు, టెక్నాలజీతో రహదారుల అభివృద్ధికి సీఎం చంద్రబాబు ఎప్పుడూ ప్రోత్సహిస్తారు. కేంద్రంలోని మోదీ - రాష్ట్రంలో చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వాల సమన్వయ ఫలితంగానే ప్రపంచ స్థాయి మౌలిక వసతుల ప్రాజెక్టులు రాష్ట్రంలో అమలవుతున్నాయి.ఏన్ హెచ్, రైల్వే ప్రాజెక్టులు త్వరితగతిన పూర్తి అయ్యేలా అనునిత్యం సీఎం చంద్రబాబు సమీక్షిస్తున్నారు. పెండింగ్ ప్రాజెక్టులు వేగవంతం చేసేందుకు, దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో ఒక ప్రత్యేక టాస్క్ ఫోర్స్ కమిటీని ఏర్పాటు చేసాం. ఈ కమిటీ ఎన్‌హెచ్ రైల్వే పెండింగ్ ప్రాజెక్టుల్లో భూసేకరణ, అటవీ క్లియరెన్స్ వంటి సమస్యలపై దృష్టి సారిస్తుందని మంత్రి పేర్కొన్నారు. కార్యక్రమంలో కంపెనీ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ జగదీష్ కదమ్ మాట్లాడుతూ... ఈ ఘనతను సాధించడానికి సంస్థ చేపట్టిన వివిధ ప్రయత్నాలను, సవాలుతో కూడిన పనిని పూర్తి చేయడంలో అవసరమైన అన్ని సహాయ సహకారాలను అందించినందుకు ఇంజనీర్లు, కార్మికులు, ఎన్‌హెచ్ఏఐ, రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వ అధికారులందరికీ ఆయన ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీ బి.కె. పార్థసారథి, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ... నాలుగు గిన్నిస్ రికార్డులకు శ్రీ సత్యసాయి జిల్లా వేదిక కావడం జిల్లా వాసులందరికీ గర్వకారణం అన్నారు. అభివృద్ధి కార్యక్రమాలకు కేంద్ర సహకారంతో రాష్ట్ర ముఖ్యమంత్రి పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్నారని, సత్య సాయి జిల్లా మరింత అభివృద్ధి చెందేలా ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎన్‌హెచ్ఏఐ అధికారులు, రాజ్‌పథ్ ఇన్‌ఫ్రాకాన్ ప్రైవేట్ లిమిటెడ్ ఇంజనీర్లు మరియు కార్మికులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# 2026 అత్యుత్తమ ఏడాదిగా నిలవాలి

**- మంత్రులు, అధికారులకు సీఎం చంద్రబాబు పిలుపు**
**- గత ఏడాది పనితీరుపై మంత్రులు, కార్యదర్శులతో సీఎం చంద్రబాబు సమీక్ష**
**- సూపర్ సిక్స్ ద్వారా సంక్షేమం, అభివృద్ధిని వేగవంతం చేశామన్న సీఎం**
**- పుష్కరాల్లోగా పోలవరం పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని హామీ**
**- పెట్టుబడులకు ఏపీ గమ్యస్థానంగా మారింది, 16శాతం వృద్ధిరేటే లక్ష్యం**
**- తిరుమల క్షేత్రాన్ని అపవిత్రం చేసే ప్రయత్నాలను తీవ్రంగా ఖండించిన సీఎం**

అమరావతి- సూర్య వాస్తవం



విధ్వంసమైన వ్యవస్థల నుంచి రాష్ట్రాన్ని తిరిగి సుపరిపాలన దిశగా గాడిలో పెట్టామని, 2025 ఏడాది మంచి ఫలితాలను ఇచ్చిందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. సచివాలయంలో సోమవారం మంత్రులు, కార్యదర్శులు, జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. అప్పు తీసుకునే వెసులుబాటు కూడా లేని క్లిష్ట పరిస్థితుల నుంచి, సూపర్ సిక్స్ పథకాల ద్వారా సంక్షేమం, అభివృద్ధిని వేగంగా అందించగలిగామని తెలిపారు. ఈ స్ఫూర్తితో 2026లో మరింత కష్టపడి పనిచేసి అత్యుత్తమ ఫలితాలు సాధించాలని పిలుపునిచ్చారు. గత ఏడాదిన్నర కాలంలో సాధించిన ప్రగతిని సీఎం వివరించారు. "తల్లికి వందనం ద్వారా 67 లక్షల మంది విద్యార్థుల తల్లుల ఖాతాల్లో రూ. 10,090 కోట్లు జమ చేశాం. స్త్రీశక్తి పథకం కింద మహిళలు 3.5 కోట్ల ఉచిత ప్రయాణాలు చేయగా, దీని కోసం రూ.1,114 కోట్లు ఖర్చు చేశాం. అన్నదాత సుఖీభవ ద్వారా 46 లక్షల మంది రైతులకు రూ.6,310 కోట్లు, దీపం 2.0 కింద 2 కోట్ల సిలిండర్ల పంపిణీకి రూ.2,684 కోట్లు వెచ్చించాం. ఏడాదిన్నరలో రూ.50 వేల కోట్ల సామాజిక పెన్షన్లు అందించి సంక్షేమంలో కొత్త మైలురాయిని అధిగమించాం" అని చంద్రబాబు తెలిపారు.

### పుష్కరాల్లోగా పోలవరం పూర్తి

ప్రతిష్ఠాత్మక పోలవరం ప్రాజెక్టును రాబోయే పుష్కరాల్లోగా పూర్తిచేసి జాతికి అంకితం చేస్తామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. "పోలవరం పూర్తయితే దక్షిణ భారతదేశంలో ఏ రాష్ట్రం మనతో పోటీపడలేదు. ఏటా 3 వేల టీఎంసీల గోదావరి జలాలు సముద్రంలో వృథగా కలుస్తున్నాయి. పట్టిసీమ ద్వారా కృష్ణా డెల్టాకు నీళ్లిచ్చి, శ్రీశైలంలో నీటిని ఆదా చేసి రాయలసీమకు అందిస్తున్నాం" అని వివరించారు. నల్లమల సాగర్ ప్రాజెక్టు ద్వారా రాయలసీమ, ప్రకాశం జిల్లాలకు నీరందించవచ్చని, పోలవరంలో మిగిలిన నీటిని తెలంగాణ కూడా వాడుకోవచ్చని సూచించారు. తాను తెలంగాణ ప్రాజెక్టులకు ఎప్పుడూ అడ్డు చెప్పలేదని, రెండు తెలుగు రాష్ట్రాలు గోదావరి జలాలను సమర్థంగా వాడుకోవాలని ఆకాంక్షించారు.

### పెట్టుబడులకు ఏపీ గమ్యస్థానం

రాష్ట్రం పెట్టుబడులకు గమ్యస్థానంగా మారిందని చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. దేశంలోకి వచ్చిన విదేశీ పెట్టుబడుల్లో 25 శాతం ఏపీకే రావడం గొప్ప విషయమన్నారు. "గూగుల్ సంస్థ 15 బిలియన్ డాలర్ల పెట్టుబడితో విశాఖలో ఏఐ డేటా సెంటర్ ఏర్పాటు చేస్తోంది. ఎస్ఐపీబీ ద్వారా రూ.8.74 లక్షల కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలిపాం. వీటితో భారీగా ఉద్యోగాలు వస్తాయి. విశాఖ ఉక్కు ఆంధ్రుల సెంటిమెంట్ అని, కేంద్రం సహకారంతో రూ.12 వేల కోట్లతో ఆ ప్లాంటును కాపాడుకున్నాం" అని తెలిపారు. గత ఏడాది 12 శాతానికి పైగా వృద్ధి సాధించామని, ఈసారి 16 శాతం వృద్ధిరేటు లక్ష్యంగా పనిచేయాలని అధికారులకు సూచించారు.

### తిరుమల పవిత్రతపై దాడిని ఖండిస్తున్నా

కలియుగ వైకుంఠమైన తిరుమల పవిత్రతను దెబ్బతీసేందుకు కొందరు దుర్మార్గపు ప్రయత్నాలు చేస్తున్నారని సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. "దేవుడితో కూడా రాజకీయం చేయడం బాధాకరం. కల్తీ నెయ్యితో ప్రసాదాలు తయారు చేయడం, తిరుమలలో ఖాళీ మద్యం సీసాలు పెట్టడం వంటి చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నాను. పరకామణిలో దొంగతనం జరిగితే సమర్థించే ప్రయత్నం చేశారు" అని మండిపడ్డారు. ఈ ఏడాది భూ రికార్డుల ప్రక్షాళన పూర్తి చేస్తామని, రిజిస్ట్రేషన్ల ప్రక్రియను టెక్నాలజీతో పారదర్శకంగా మారుస్తామని సీఎం తెలిపారు. సవాళ్లను అధిగమిస్తూ 2026ను అత్యుత్తమ సంవత్సరంగా నిలిపేందుకు మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు సమష్టిగా కృషి చేయాలని ఆయన కోరారు.

# సంపాదకీయం

## అందరి చూపు మోడీ వైపు...



ఉరుము ఉరిమి మంగళం మీద పడ్డ చందంగా మారింది అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పరిస్థితి.. రష్యా?ఉక్రెయిన్ యుద్ధం ముగించడానికి ఇప్పుడు భారత్‌పై బాంబు పేల్చాలని నిర్ణయించాడు. రష్యాను ఒప్పించడమో.. ఢీకొనడం సాధ్యం కాక.. రష్యా నుంచి ఆయిల్ కొనుగోలు చేస్తున్న భారత్‌పై భారీగా టారిఫ్ విధించేందుకు పావులు కదుపుతున్నారు. రష్యాపై ఒత్తిడి పెంచేందుకు ద్వైపాక్షిక ఆంక్షల చట్టానికి అంగీకారం తెలిపారు. సెనేటర్ గ్రాహం ఎక్స్‌లో పోస్ట్ పెట్టి ట్రంప్‌తో చర్చలు జరిపినట్లు వెల్లడించారు. రష్యా నుంచి చమురు కొనుగోలు చేసే దేశాలపై 500 శాతం సుంకాలు విధించే అధికారాన్ని యుఎస్ పొందుతుంది. వచ్చే వారంలో ఓటింగ్ జరుగనుంది. పుతిన్ యుద్ధానికి పరోక్షంగా నిధులు అందించడానికి భారత్, చైనా కారణమని ట్రంప్ ఆరోపణ. చైనా ప్రపంచంలోని అతిపెద్ద రష్యన్ చమురు కొనుగోలుదారు, భారత్ రెండో స్థానంలో ఉంది. ఈ ఆంక్షలు రక్తపాతానికి మద్దతును కట్టడి చేస్తాయని గ్రాహం వాదన. గతేడాది భారత దిగుమతులపై 50 శాతం సుంకాలు విధించినట్లే ఇప్పుడు మరింత గట్టిగా ఉంటుంది. భారత్?అమెరికా మధ్య వాణిజ్య ఒప్పంద చర్చలు కొనసాగుతున్నాయి. ఈ బిల్లు ఆంక్షలు ఈ సంభాషణలను ప్రభావితం చేస్తాయి. భారత్ ఆర్థిక వ్యవస్థకు చమురు ధరల పెరుగుదల భారాన్ని మోపవచ్చు. పుతిన్ శాంతి మాటలు చెబుతూనే యుద్ధాన్ని కొనసాగిస్తున్నారని గ్రాహం విమర్శించారు.

ఈ ఆంక్షలు మాస్కో ఆదాయాలను తగ్గించి ఉక్రెయిన్‌కు మద్దతును బలోపేతం చేస్తాయి. బ్రెజిల్ వంటి ఇతర దేశాలు కూడా ఈ జాబితాలో చేరతాయి. ఈ చర్య భారత్‌కు రష్యన్ చమురు ఆధారాన్ని ప్రశ్నిస్తుంది. ప్రత్యామ్నాయ మూలాలు కనుగొనడం, యుఎస్‌తో దౌత్య చర్చలు జరపడం అవసరం. ట్రంప్ విధానం ఉక్రెయిన్ యుద్ధాన్ని త్వరగా ముగించే అవకాశాన్ని కల్పిస్తుంది. కానీ ఆర్థిక సవాళ్లను తెచ్చిపెడుతుంది. ట్రంప్ పాలిటిక్స్‌లో కొత్త మలుపు ఇది. వెనుజువెలాలోకి అమెరికా సైనికులను పంపించి ఆ దేశ అధ్యక్షుడు నికోలస్ మదురోను, ఆయన భార్యను కిడ్నాప్ చేశారు. ఈ క్రమంలో ఆ దేశంలోని చైనా, రష్యా డిఫెన్స్ సిస్టం విఫలమయ్యాయి. దీంతో అమెరికా ఆపరేషన్ విజయవంతమైంది. దీంతో ట్రంప్‌కు అహంకారం తలకెక్కింది. దీంతో క్యూబా, ఇరాన్, కొలంబియా, మెక్సికోతోపాటు భారత్‌ను టార్గెట్ చేశారు. వెనెజువెలాలో మదురో దంపతులను లక్ష్యంగా చేసుకుని యుఎస్ విజయవంతమైంది. రష్యా ఎస్?300, చైనా రాడార్లు అమెరికా చొరబాటును పసిగట్టలేకపోయాయి. దీంతో యుఎస్ ఆయుధాల ఆధిపత్యాన్ని నిరూపించింది. ఈ సంఘటన ఆయిల్ వనరులపై యుఎస్ ఆకాంక్షలను స్పష్టం చేస్తోంది. వెనుజువెలాలోని 303 బిలియన్ బ్యారెళ్ల క్రూడ్ ఆయిల్‌ను తరలించుకుపోవడానికి యుఎస్ కంపెనీలను ట్రంప్ ప్రోత్సహిస్తున్నారు. వెనుజువెలాలో విజయం తర్వాత ట్రంప్ ఇప్పుడు మరో ఐదు దేశాలపై ఫోకస్ పెట్టాడు. వెనెజువెలాపై ఆధారపడి ఉన్న క్యూబాను త్వరగా కూల్చివేస్తామని ట్రంప్ ప్రకటించారు. ఆయిల్ సరఫరాలు ఆగిపోతే ఇది సులభమవుతుందని వ్యూహం. అందుకే క్యూబాను ఫస్ట్ టార్గెట్ చేశారు. క్యూబాకు చెందిన మచాడో కూడా అమెరికాకు మద్దతు ఇస్తున్నారు. ఇరాన్‌పై మునుపటి దాడుల్లోనూ రష్యన్ టెక్నాలజీ విఫలమైంది. కొలంబియా అధ్యక్షుడు పెట్రోతో మాటల యుద్ధం ఉధృతమైంది. ఈ దేశాల్లో పాలన మార్పులు లక్ష్యంగా యుఎస్ ఒత్తిడి పెరుగుతోంది. కానీ పెట్రో బలంగా నిలబడ్డారు. ట్రంప్‌కు సవాల్ చేస్తున్నారు. అయితే కొలంబియా మెక్సికో పక్కనే ఉంది. అందుకే దానిని కూడా ఆక్రమించి చూస్తున్నారు. అమెరికా కోర్టుల ప్రకారం ఇవి తప్పు చేస్తున్నాయి కాబట్టి అక్కడి ప్రభుత్వాలను కూలుస్తామని ట్రంప్ అంటున్నారు.

అక్రమ వలసలు, మాదకాలు కారణంగా మెక్సికోను లక్ష్యంగా చేసుకుని యుఎస్ సైనిక చర్యలు ఆలోచిస్తోంది. సరిహద్దు భద్రతకు ఇది ముఖ్యమని ట్రంప్ వాదన. నాటో సభ్య దేశమైన డెన్మార్క్ భూభాగం గ్రీన్‌లాండ్‌ను యుఎస్ కోరుతోంది. భద్రతా కారణాలతో ఈ డిమాండ్ ప్రపంచవ్యాప్త చర్చనీయాంశం. ఇది యుఎస్ ప్రభావాన్ని ఈ ప్రాంతంలో విస్తరించే అవకాశాన్ని కల్పిస్తుంది. ట్రంప్?మోదీ మధ్య వ్యాఖ్యలు ఉధృతమవుతున్నాయి. రష్యా నుంచి ఆయిల్ దిగుమతులు, టారిఫ్‌లు, మొక్కజొన్న వ్యాపారం విషయాల్లో యుఎస్ ఒత్తిడి పెరిగింది. షెల్ ఆయిల్ కొనుగోళ్లకు భారత్‌ను లక్ష్యంగా చేసుకుంటోంది. భారత్ మౌనంగా ఉండి స్వంత ఆస్థాను కాపాడుకుంటోంది. యుఎస్ ఆయుధాలు అమ్మకాలకు ఈ సంఘటనలు ప్రచారం చేస్తున్నాయి. మన దేశం మీద అమెరికా ఇప్పటికే 50% టారిఫ్ విధిస్తోంది. అప్పట్లో అమెరికా తీసుకున్న నిర్ణయం వల్ల భారత్ కుప్పకూలుతుందని అందరూ అనుకున్నారు. వారు అనుకున్నట్టుగానే స్టాక్ మార్కెట్ కుప్పకూలిపోయింది. సంపద మొత్తం ఆవిరి అయిపోయింది.

ఆ తర్వాత నెమ్మదిగా పరిస్థితి మారిపోయింది. అప్పటి మాదిరిగా కాకపోయినప్పటికీ, అమెరికాకు భారత్ నుంచి ఎగుమతులు వెళ్తూనే ఉన్నాయి. వాస్తవానికి ఈ సుంకాల వల్ల అమెరికాలో ఉన్న కస్టమర్ల మీదనే భారం ఎక్కువగా పడుతుంది. ట్రంప్ వల్ల అమెరికాలో ఆ వస్తువులను కొనేవారికి ఆర్థికంగా భారం పెరిగింది. ఈ ఎఫెక్ట్ ఇండియన్ కంపెనీల ఎగుమతుల మీద కాస్త ప్రభావం చూపించింది. అంతేగాని ఆ సంస్థలు భారీగా నష్టాలు చవిచూసిన దాఖలాలు లేవు.

ఇప్పుడు ట్రంప్ చెబుతున్నట్టుగా 500% సుంకాలు విధించినప్పటికీ ఎగుమతులు కాస్తలో కాస్త క్షీణిస్తాయి. అయితే అమెరికా మార్కెట్లో భారతదేశం నుంచి వచ్చే వస్తువుల ధర పెరుగుతుంది. అలాంటప్పుడు అమెరికా ప్రజలు వాటిని ఒకవేళ ఎంచుకుంటే.. పెద్దగా ఇబ్బంది ఉండదు. అలాంటప్పుడు ట్రంప్ వెయ్యి శాతం సుంకాలు విధించినప్పటికీ పెద్దగా ఇబ్బంది ఉండదు. కాకపోతే అమెరికాకు భారత్ నుంచి ఎగుమతి వస్తువుల పరిమాణం తగ్గుతుంది.. 500% సుంకాలు విధిస్తామని ట్రంప్ చెప్పగానే భారత్ లోని స్టాక్ మార్కెట్లు ఒత్తిడికి గురయ్యాయి. 8 లక్షల కోట్లు ఆవిరి అయిపోయాయి. వాస్తవానికి ఈ నష్టం స్టాక్ మార్కెట్ చరిత్రలో కొత్తది కాకపోయినప్పటికీ.. ట్రంప్ కు భయపడడం మొదలైతే.. అలానే ఇబ్బంది పెడుతూనే ఉంటాడు. కాస్త నిలబడి గట్టి సవాల్ విసిరితే అన్నీ మూసుకొని కూర్చుంటాడు. మోదీ తనను బతిమాడుతున్నాడని ట్రంప్ చెప్పుకుంటున్నారు. ఈ నేపథ్యంలో మోదీ ఎలాంటి నిర్ణయం తీసుకుంటారు అన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. మోదీ నిర్ణయంపైనే భారత ఎగుమతులు ఆధారపడి ఉంటాయి.

# కారుణ్య నియామకాలపై మౌనమేలనో..?

- డి.సి.హెచ్.ఎస్‌లో నియామకాల వెనుక మర్మమేమిటి....?
- నిబంధనలు గాలికొదిలి ఇష్టారాజ్యంగా వ్యవహారం...?
- పరిపాలనా లోపాలతో కార్యాలయంపై ప్రజల విశ్వాసం దెబ్బతింటుందా...!

అనంతపురం టౌన్ - సూర్య వాస్తవం

జిల్లా వైద్య ఆరోగ్య శాఖ (డిసిహెచ్ఎస్ కార్యాలయం) లో జరిగిన కారణ్య నియామకాలు తీవ్ర వివాదాస్పదంగా మారాయి. నిబంధనలను పూర్తిగా పక్కనపెట్టి, అర్హతలు-అనుభవం-సామాజిక-ఆర్థిక ధృవీకరణ పత్రం పరిగణనలోకి తీసుకోకుండా, కొందరికే లాభం చేకూరేలా నియామకాలు చేపట్టారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.
ఈ వ్యవహారంపై సంబంధిత అధికారులకు లిఖిత పూర్వకంగా పలుమార్లు ఫిర్యాదులు అందించినా, ఇప్పటివరకు ఎలాంటి విచారణ ప్రారంభం కాకపోవడం అనేక అనుమానాలకు తావిస్తోంది. ఫిర్యాదులపై చర్యలు తీసుకోవాల్సిన డీసీహెచ్ఎస్ అధికారులు మౌనం పాటించడం వెనుక కారణాలేమిటన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.



నిబంధనల ప్రకారం అనుసరించాల్సిన నియామక విధానాన్ని విస్మరించి, ముందే నిర్ణయించుకున్న వారికే పోస్టులు కేటాయించారన్న ఆరోపణలు ఉన్నాయి. ఈ ప్రక్రియలో కొందరు అధికారులు, వారికి సహకరిస్తున్న పరిపాలనా యంత్రాంగం పాత్రపై కూడా సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఈ లోపభూయిష్ట పరిపాలన వల్ల ప్రజల్లో డీసీహెచ్ఎస్ కార్యాలయంపై నమ్మకం క్రమంగా తగ్గిపోతోందని విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే ఈ అంశంపై పత్రికల్లో వరుస కథనాలు వెలువడినప్పటికీ, సంబంధిత అధికారులు స్పందించకపోవడం మరింత ఆందోళన కలిగిస్తోంది. ఇది సాధారణ నిర్లక్ష్యమా? లేక బాధ్యత నుంచి తప్పించుకునే ప్రయత్నమా? అన్న ప్రశ్నలు ప్రజల్లో చర్చనీయాంశంగా మారాయి. ప్రజాప్రయోజనాలకు సంబంధించిన కీలక శాఖలో ఈ తరహా వ్యవహారాలు కొనసాగితే, శాఖ ప్రతిష్టకే కాకుండా ప్రజల విశ్వాసానికీ తీవ్ర భంగం కలుగుతుందని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. అందువల్ల నిబంధనలను ఉల్లంఘించిన డీసీహెచ్ఎస్ అధికారి పై కఠిన చర్యలు తీసుకోవాలని, వారికి సహకరించిన పరిపాలనా లోపాలపై కూడా సమగ్ర విచారణ జరపాలని ప్రజలు, ఉద్యోగ వర్గాలు గట్టిగా డిమాండ్ చేస్తున్నాయి.

ఇప్పటికైనా ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని నిజానిజాలను వెలికితీసి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోకపోతే, ఈ వివాదం మరింత తీవ్ర రూపం దాల్చే అవకాశం ఉందని వారు హెచ్చరిస్తున్నారు.

# చంద్రబాబుకు తలనొప్పిగా సొంత మనుషులు

విజయవాడ - సూర్య వాస్తవం

చంద్రబాబు నాయుడుకు ఇప్పుడు సొంత సామాజిక వర్గంలోనే శత్రువులు ఎక్కువయ్యారు. ప్రత్యర్థులు చేసే విమర్శలను పెద్దగా పట్టించుకోవాల్సిన పనిలేదు. కానీ సొంత సామాజికవర్గం నేతలే చంద్రబాబు ప్రతి నిర్ణ యాన్ని తప్పపడుతుండటం ఆయనకు రాజకీయంగా ఇబ్బందులు తెచ్చిపెడుతుందనే చెప్పాలి. ఒకరకంగా చంద్రబాబు నాయుడుకు బయట శత్రువులతో కంటే ఇంట్లో శత్రువులతో యుద్ధం చేయాల్సిన పరిస్థితి ఈసారి కనిపిస్తుంది. ప్రధానంగా ఈసారి మాత్రం కమ్మ సామాజికవర్గం నేతలు మాత్రమే ఆయనను రాజకీయంగా ఇరకాటంలోకి నెడుతున్నారని చెప్పాలి. అందులో ప్రధానంగా వడ్డే శోభనాద్రీశ్వరరావు, ఏబీ వెంకటేశ్వరరావు, ముప్పవరపు వెంకయ్య నాయుడులు ఇటీవల చేస్తున్న వ్యాఖ్యలు ఇబ్బందికరంగా మారాయి. వడ్డే శోభనాద్రీశ్వరరావు మాజీ టీడీపీ నేత. చంద్రబాబు మంత్రివర్గంలో వ్యవసాయ శాఖ మంత్రిగా పనిచేశారు. ఇప్పుడు రాజకీయంగా విశ్రాంతి తీసు కుంటున్నారు. అయితేనేం రాజధాని అమరావతి విష యంలో చంద్రబాబు నిర్ణయాన్ని తప్పుపడుతు న్నారు. చంద్రబాబు వ్యతిరేక మీడియాతో పాటు సోషల్ మీడియాలో కూడా వడ్డే ఇంటర్వ్యూలతో చెలరేగిపోతు



న్నారు. చంద్రబాబు రాజధాని పేరిట రైతులను నిలువునా ముంచుతున్నారంటూ వడ్డే శోభనాద్రీశ్వర రావు పదే పదే వ్యాఖ్యానిస్తున్నారు. తొలిదఫా ల్యాండ్ పూలింగ్ కు ఇచ్చిన రైతులు ఇబ్బందులను చూసైనా రెండో విడత భూ సమీకరణకు సహకరించవద్దంటూ రైతులకు వడ్డే శోభనాద్రీశ్వరరావు పిలుపు నిస్తున్నారు. పచ్చని పంటలు పండే భూములను సర్వనాశనం చేస్తున్నారని, కలల్లో చంద్రబాబు విహరిస్తున్నారని ఫైర్ అవుతున్నారు. మరో ఎయిర్ పోర్టు, మరో ఆరులేన్ల రహదారి అవసరమా? అని ప్రశ్నిస్తున్నారు. ఇక ఏబీ వెంకటేశ్వరరావు చంద్రబాబు నాయుడు ప్రభుత్వం అధి కారంలో ఉన్నప్పుడు ఇంటలిజెన్స్ చీఫ్‌గా పనిచేశారు. తర్వాత పదవీ విరమణ చేశారు. కానీ ఈసారి అధికారంలోకి వచ్చిన తర్వాత పెద్ద పదవి వస్తుందని ఏబీ వెంకటేశ్వర రావు భావించారు. పోలీసు కార్పొరేషన్ ఛైర్మన్ గా నియమించారు. దానిని తీసుకునేందుకు ఏబీ వెంకటేశ్వరరావు ఇష్టపడలేదు. పైగా రాష్ట్రంలో కొత్త పార్టీ పెడతానని చెబుతున్నారు. అలాగే యాభై వేల ఎకరాలు తొలి విడత సేకరించిన భూమిని ఎవరెవరికిచ్చారో లెక్కలు చెప్పాలంటూ ఏబీ వెంకటేశ్వరరావు మీడియా ద్వారా నిలదీస్తున్నారు.

ఇది కూడా చంద్రబాబుకు ఇబ్బంది కరమే. ఇక మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు ఇటీవల మెడికల్ కళాశాలల ప్రయివేటీ కరణను తప్పుపట్టేలా మాట్లాడటం కూడా బాబు సర్కార్ ను ట్రబుల్ లోకి నెట్టింది. విద్య, వైద్యం మాత్రం ఉచితంగా పేదలకు అందించాలని, మిగిలిన పథకాలను రద్దు చేయాలంటూ వెంకయ్య నాయుడు చేసిన వ్యాఖ్యలు జగన్‌తో పాటు చంద్ర బాబుకు కూడా తగిలినప్పటికీ ఎక్కువ డ్యామేజీ చంద్రబాబుకే నంటున్నారు. అలా ఈ ముగ్గురు చేస్తున్న వ్యా ఖ్యలు చంద్ర బాబుకు ఇబ్బందులు తెచ్చిపెడుతున్నాయి

# ఉత్తరాంధ్రపై వైసీపీ గురి....



విశాఖపట్టణం - సూర్య వాస్తవం

ఉత్తరాంధ్రపై వైసీపీ స్పెషల్ ఫోకస్ పెట్టింది. రాష్ట్రంలో అత్యంత కీలకమైన, అతిపెద్ద నగరంగా ఉన్న విశాఖ పార్లమెంట్ సీటుపై అయితే అంతకు మించి కాన్సన్‌ట్రేషన్ పెట్టింది. వైసీపీ ఆవిర్భావం నుంచి.. అక్కడ పూర్తి స్థాయి పట్టు సాధించలేకపోవడం ఫ్యాన్ పార్టీని కలవరపెడుతోందట. రాష్ట్రంలో అన్ని చోట్లా జెండా రెపరెపలాడినా, సాగర నగరం విశాఖలో మాత్రం పాతుకుపోవడం కుదరట్లేదట. 2019 ఎన్నికల్లో వైసీపీ ప్రభంజనంలో ట్రయాంగిల్ ఫైట్‌లో విశాఖ ఎంపీ సీటును వైసీపీ గెలిచినా సరే, అసెంబ్లీ స్థానాల్లో ఒక్కటి కూడా గెలవలేకపోయింది. ఇటీవల ఎన్నికల్లో కూటమి అబ్యర్థులు విశాఖలో స్టేట్ లెవల్ రికార్డు స్థాయి మెజార్టీలు సాధించగా, వైసీపీ అభ్యర్థులు కనీస పోటీని ఇవ్వలేక చేతులెత్తేశారు. పరిస్థితి ఇలానే కొనసాగితే ఫ్యూచర్‌లో ఇక కోలుకునే పరిస్థితి ఉండదని వైసీపీ పెద్దలు ఆలోచనలో పడ్డారట. అందుకే విశాఖపై వైసీపీ ఫుల్ ఫోకస్ పెట్టిందని టాక్. పార్టీకి సవాల్‌గా మారిన విశాఖ ఎంపీ స్థానంలో ఇంచార్జ్‌గా బలమైన నేతను బరిలోకి దింపాలని వైసీపీ పకడ్బందీగా పావులు కదుపుతోందట. గత ఎన్నికల్లో వైసీపీ నుంచి విశాఖ ఎంపీ అభ్యర్థిగా..సీనియర్ నాయకుడు బొత్స సత్యనారాయణ సతీమణి బొత్స ఝాన్సీ పోటీ చేశారు. ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా బలమైన నాయకురాలిగా ఉన్న ఆమెను పార్టీ బరిలో నిలిపితే గౌరవ ప్రదమైన ఓట్లను కూడా సాధించలేకపోయారు. కనీసం 30 శాతం ఓట్లను కూడా సాధించలేక చితికిలపడ్డారు. గత ఎన్నికల ఫలితాల తర్వాత బొత్స ఝాన్సీ సొంతూరు విజయనగరం జిల్లాకు మాత్రమే పరిమితమై, విశాఖ వైపు కన్నెత్తి చూడటం మానేశారు. గత కొన్నాళ్లుగా విశాఖకు చెందిన అంశాలపై రాజకీయంగా రచ్చ రచ్చ జరుగుతున్నా సరే ఆమె ఎక్కడా కనపడట్లేదు. పోనీ విజయనగరంలోనైనా సరే పార్టీ యాక్టివిటీలో ఆమె వాయిస్ ఎక్కడా వినిపించడం లేదు. అయితే బొత్స ఝాన్సీ ఇప్పుడు విశాఖ ఎంపీ స్థానంలో బాధ్యతలు చేపట్టడానికి సముఖంగా లేరని తెలుస్తోంది. పార్టీ అధిష్టానం కూడా ఇదే అంశాన్ని గ్రహించిందట. దీంతో విశాఖ పార్లమెంట్ పరిధిలో పార్టీని బలోపేతం చేసేలా బలమైన నాయకుడి కోసం టార్చ్ ఆన్ చేసి సెర్చ్ చేస్తోందని టాక్. స్టీల్ సిటీ విశాఖలో పార్టీకి ఉక్కు లాంటి నేత కోసం వైసీపీ పెద్దలు వెతుకాలట మొదలుపెట్టారట. ఎంత సెర్చ్ సరే సరైన ఆప్షన్ కనబడట్లేదంటున్నారు. దీంతో సరికొత్త ప్లాన్ దిశగా పార్టీ పెద్దలు అడుగులు వేస్తున్నట్లు రాజకీయవర్గాల్లో ప్రచారంలో ఉంది. మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్‌ను రాబోయే ఎన్నికల్లో విశాఖ ఎంపీగా పోటీ చేయించే ప్లాన్ చేశారట. కానీ గుడివాడ అమర్‌నాథ్ ఎట్టి పరిస్థితుల్లో ఎంపీగా పోటీ చేయనని..తనకు స్టేట్ పాలిటిక్స్ అంటేనే ఇష్టమంటున్నారట. మళ్లీ ఎమ్మెల్యేగా గెలిచి క్యాబినెట్‌లో అడుగు పెట్టాలనేది ఆయన కల అంటున్నారు. దీంతో గతంలో విశాఖ పార్లమెంట్‌కు వైసీపీ నుంచి ఎన్నికైన రియల్ ఎస్టేట్ వ్యాపారి ఎంవీవీ సత్యనారాయణనే ప్రస్తుతానికి బెస్ట్ ఆప్షన్‌గా భావిస్తున్నారట. గత ఎన్నికల్లో విశాఖ ఈస్ట్ నుంచి అసెంబ్లీకి పోటీ చేసి ఓడిపోయిన ఆయన్ను తిరిగి రీయాక్టివేట్ చేయడం ద్వారా క్యాడర్‌కు మంచి సంకేతాలు పంపాలన్నది వైసీపీ ప్లాన్ అంటున్నారు. గత ఎన్నికల్లో ఓటమి తర్వాత ఎంవీవీ కూడా ఎక్కడా యాక్టీవ్‌గా కనిపించడం లేదు. పొలిటికల్‌గా పూర్తిగా సైలెంట్ అయిపోయారు. తన వ్యాపార, వ్యవహారాలను మాత్రమే చక్కబెట్టు కుంటున్నారు. వైసీపీకి అంటీముట్టనట్లుగా ఉంటూ.. పార్టీని గాలికి వదిలేశారు. అయినా ఆయనపై అధిష్టానం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. పైగా పార్టీ అధినేత జగన్‌తో జరిగే ప్రతీ సమావేశానికి ఎంవీవీకి ఇప్పటికీ ఆహ్వానం పంపుతూనే ఉన్నారట. ఆయన పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనకున్నా.. వైసీపీ పెద్దలు మాత్రం ఆయన్ను దూరం పెట్టినట్లు కని పించడం లేదు. దీంతో ఇప్పుడు ఎంవీవీని యాక్టివేట్ చేస్తే విశాఖ ఎంపీ సీటుతో పాటుగా ఈ పరిధిలోని అసెంబ్లీ స్థానాల్లోని క్యాడర్‌కు ఊపు వస్తుందని పార్టీ అగ్రనేతలు భావిస్తున్నారట. కూటమి అధికారంలోకి రాగానే ఎంవీవీకి చెందిన హయగ్రీవ ప్రాజెక్ట్స్, సిరిపురంలోని ఎంవీవీ పీక్ వంటి భారీ నిర్మాణాలపై కన్నెర్ర చేసింది. దీంతో ఎంవీవీ పొలిటికల్‌గా అండర్ గ్రౌండ్‌లోకి వెళ్లిపోయారు. ఇప్పుడు వైసీపీ పెద్దలు ఆయన్ను రియాక్టివేట్ చేసేందుకు చేస్తున్న ప్రయత్నాలకు ఎంవీవీ గ్రీన్‌సిగ్నల్ ఇస్తారా..లేక కూటమి పవర్‌లో ఉందని మొహం చాటేస్తారా..అన్నది క్లారిటీ రావాలంటే మరికొన్నాళ్లు ఆగాల్సిందే.

## తెలుగు తమ్ముళ్లు ఆధ్వర్యంలో గ్రామ కమిటీ సమావేశం



**తనకల్లు – సూర్య వాస్తవం:** కదిరి నియోజకవర్గ శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ ఆదేశాల మేరకు తనకల్లు మండలం మేజర్ పంచాయతీ అయిన తనకల్లు గ్రామ కమిటీ సమావేశం తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ తొట్లి రెడ్డి శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ కమిటీ అధ్యక్షులు దేశాయి హరినాథ్ రెడ్డి అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యంగా తనకల్లు గవర్న మెంట్ హాస్పిటల్‌లో ప్రస్తుతమున్న 30 పడకల హాస్పిటల్‌ను వంద పడకల హాస్పిటల్‌గా మార్చాలన్నారు. మండల కేంద్రంలో టమోటా ప్రాసెసింగ్ యూనిట్ మంజూరు చేయాలన్నారు. తనకల్లు నందు డిగ్రీ కాలేజ్ ఏర్పాటు చేయవలెను. తనకల్లు రైల్వే స్టేషన్ నందు ఎక్స్ ప్రెస్ రైల్లు నిలపాలని కోరడం జరిగినది. ముస్లిం సోదరులకు మండల కేంద్రంలో మైనార్టీ ఫంక్షన్ హాల్ మంజూరు చేయవలెను. మండల కేంద్రంలో నిరుపయోగంగా ఉన్న ధోబి ఘాటుకు మరమ్మ తులు చేయవలెనని కోరడం జరిగింది. తనకల్లు నుండి గొల్లవారి పల్లి మీదుగా చీకులగుట్ట వరకు తారు రోడ్డు మరమ్మతులు చేపట్టాలన్నారు. పంచాయతీ లోని అన్ని గ్రామాలలో సిమెంట్ రోడ్ల నిర్మాణం, డ్రైనేజీ కాలువల నిర్మాణం చేపట్టవలెనని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు దేశాయ్ హరినాథ్ రెడ్డి నాయకులు దేశాయి ప్రభాకర్ రెడ్డి, మాజీ కన్వీనర్ శంకర్ నాయుడు, మార్కెట్ యార్డ్ మాజీ ఛైర్మన్ ఈశ్వర్ రెడ్డి,బడాకోటిరెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ పీజీ మల్లికార్జున, ప్రధాన కార్యదర్శి నాగేంద్ర ప్రసాద్, నాగేష్ శెట్టి, గూడుపల్లి రెడ్డప్పరెడ్డి, మాజీ ఎంపీటీసీ బాలప్ప, మంజునాథ్ రమణారెడ్డి, శోభా రాణి, వార్డు మెంబర్ దాము, దారం సుధాకర్, శ్రీధర్ రెడ్డి, రెడ్డప్ప రెడ్డి, ప్రతాప్ రెడ్డి, రామాంజులు రెడ్డి చిన్న కోట్ల బాలకృష్ణ,మాధవరెడ్డి రెడ్డిఖాన్ దస్తగిరి చికెన్ సెంటర్ భాష, కుల్లాయప్ప, చిన్నప్ప, చంద్ర, హనుమంతు శ్రీనివాసులు, కోటూరు శ్రీనివాసులు, బూత్ కన్వీనర్లు నారాయణస్వామి దేగాని శంకర్ నాయుడు, రవీంద్రారెడ్డి రమేష్, ఓబులేసు, రమణ,శ్రీ రాములు తదితరులు పాల్గొన్నారు.

## అనంత మదర్స్ మిల్క్ బ్యాంక్ సేవలు అమోఘం

**- మిల్క్ బ్యాంక్‌కు ఫీడింగ్ బాటిల్స్ దానం**

**- దాత మెడికల్ రెప్ కొత్తచెరువు చంద్రశేఖర్**



**అనంతపురం వైద్యం – సూర్య వాస్తవం :** అనంతపురం లోని ప్రభుత్వ సర్వజనాలో ఏర్పా టు చేసిన అనంత మదర్స్ మిల్క్ బ్యాంక్ సేవలు అమోఘమని శ్రీ సత్యసాయి జిల్లా కొత్తచెరువు మండలానికి చెందిన మెడికల్ రెప్ చంద్రశేఖర్ కొనియాడారు. అనంత మదర్స్ మిల్క్ బ్యాంక్ అందిస్తున్న నిస్వార్ధ సేవలను గుర్తించి తన వంతు సాయంగా 300 ఫీడింగ్ బాటిళ్లను సోమవారం ఆయన అందజేశారు. ఆర్.ఎం.ఓ డాక్టర్ గుజ్జల హేమలతకు వాటిని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అనంత మదర్స్ మిల్క్ బ్యాంక్ గురించి తాను పత్రికల్లో అనేక కథనాలు చదివానని, ఇక్కడి మదర్స్ బ్యాంక్ ప్రారంభించిన అనతికాలం లోనే వస్తున్న స్పందన తనను కదిలించిందన్నారు. తనవంతు సాయంగా ఏదో విధంగా సాయపడాలని భావించానని, తనకొచ్చిన ఆలోచనను ఆర్.ఎం.ఓ డాక్టర్ హేమలత దృష్టికి తెచ్చి.. ఏ విధంగా సహాయ పడగలనని అడిగితే...మిల్క్ బ్యాంక్ కు ఫీడింగ్ బాటిళ్లు కావాల్సి ఉందని చెప్పారని, తనకు ఈ అవకాశం ఇచ్చిన ఆర్.ఎం.ఓ డాక్టర్ హేమలత కు రుణపడి ఉంటానని ఆయన అన్నారు. పాలు లేని తల్లుల ఆవేదనను, పాల కోసం ఏడ్చే పసికందుల ఉదంతాలు ఎన్నో చూసానని, ఎంతో మంది మాతృ మూర్తులు తమ బిడ్డలకు ఇచ్చి మిగిలిన పాలను మిల్క్ బ్యాంక్‌కు ఇవ్వడం తనను ఆకర్షించిందని, అందుకే తనవంతుగా ఇలా బాటిళ్లు ఇవ్వాలని ముందుకు వచ్చినట్లు చంద్రశేఖర్ తెలిపారు. ఇక ముందు కూడా ఏ అవసరమొచ్చినా తాను సహాయ పడతానని ఆయన అన్నారు. దాత చంద్రశేఖర్‌ను ఆర్.ఎం.ఓ హేమలత అభినందించారు. కార్యక్రమంలో స్టాఫ్ నర్సులు బోయ సుకన్య, మానస, సిబ్బంది సాయి, కేశవర్ధన్, రాఘవేంద్ర పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో అసువులు బాసిన జవాన్



**మదనపల్లె – సూర్య వాస్తవం:** అన్నమయ్య జిల్లాలో రోడ్డు ప్రమాదం జరిగి ఓ జవాన్ అసువులు బాశాడు. ఈ విషాదకర సంఘటన సోమవారం రాత్రి కురబలకోట మండలంలో జరిగింది. ఘటనకు సంబంధించి ముదివేడు పోలీసులు తెలిపిన వివరాలు... అన్నమయ్య జిల్లా, తంబళ్లపల్లి నియోజకవర్గం లోని కురబలకోట మండలం, ముదివేడు సమీపంలోని తూపల్లికి చెందిన మిలి టరీ జవాన్ రాజు (27) సంక్రాంతి సెలవుల్లో బైకులో ఇంటికి భార్య కుమార్తెను చూడాటానికి వెళుతుండగా, మార్గ మధ్యంలోని ముదివేడు సమీపంలోని యనమలోలపల్లి క్రాసు వద్ద టాప్పర్ లారీ రూపంలో వచ్చిన మృత్యువు జవాన్ ను బలితీసుకుంది. రాజు మరణ వార్త తెలియగానే గ్రామస్తులు కుటుంబీకులు పెద్ద ఎత్తున ఘటన స్థలం వద్దకు చేరుకుని కన్నీరుగా మున్నీరుగా విలపించడం చూపరుల హృదయాలను తీవ్రంగా కలిసి వేసింది. వారిని ఓదార్చడం ఎవరితరం కాలేదు. మరిన్ని వివరాలను పోలీసులు వెల్లడించాల్సి ఉంది.

# గ్రామీణ ఉపాధి హామీ పథకానికి ఊపిరి పోసిన బేడీ



**అనంతపురం – సూర్య వాస్తవం:** 2005లో చట్టంగా మారిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ప్రభుత్వ కార్యాలయాల్లో అకస్మాత్తుగా ఉద్భవించిన విధానం కాదు. దాదాపు రెండు దశాబ్దాలకు పైగా కొనసాగిన ఉద్యమ ప్రస్థానం, పునాది స్థాయి పోరాటాలు, విధాన పరమైన వాదనలు, రాజకీయ జోక్యాల ఫలితం. ఈ సుదీర్ఘ ప్రయాణంలో నరేందర్ బేడీ నాయకత్వంలోని యంగ్ ఇండియా ప్రాజెక్ట్ కీలక పాత్ర పోషించింది. అయితే తరచూ మరిచిపోతున్న విషయం ఏమిటంటే, ఈ చట్టం పార్లమెంట్‌లో మొదలైన ఆలోచన కాదు, గ్రామీణ భారతదేశంలోని పొలాల్లో, గ్రామాల్లో, కార్మిక సంఘాల సమావేశాల్లో పుట్టింది. యంగ్ ఇండియా వంటి సంస్థలు నడిపిన ప్రజా పోరాటాల ద్వారా దశాబ్దాల పాటు ఇది రూపకల్పనకు ఆకృతి తీసుకొంది. యంగ్ ఇండియా ప్రాజెక్ట్ 1972 నాటికే అనంతపురం జిల్లాలో రైతులతో పని ప్రారంభించింది. ఆ కాలంలోని అనేక స్వచ్ఛంద సంస్థల మాదిరిగానే, మొదట ఇది అభివృద్ధి ప్రాజెక్టులు, సహకార సంఘాలపై దృష్టి పెట్టింది. అయితే మైరాడాతో కలిసి రైతు సహకార సంఘాలను అమలు చేసిన అనంతరం 1981లో నిర్వహించిన సర్వే ఒక కలవరపెట్టే వాస్తవాన్ని వెలుగులోకి తీసుకొచ్చింది. చిన్న రైతులు, వ్యవసాయ కూలీలు, అతి చిన్న రైతులు కూడా ఈ పథకాల నుంచి వెలివేయబడ్డారు. తరతరాలుగా సాగు చేసుకుంటున్న భూములు, పెద్ద రైతులు, పెత్తందారీ రాజకీయ నాయకుల బంధువుల పేర్లపై అక్రమంగా నమోదు చేయబడ్డాయి. అనంతపురం జిల్లా పేరెత్తగానే బాహ్య ప్రపంచానికి గుర్తొచ్చేది స్వచ్ఛంధ సేవా సంస్థలు, ఇలాంటి స్వచ్ఛంధ సేవా సంస్థల పుట్టినిల్లు యంగ్ ఇండియా ప్రాజెక్ట్ ని నరేంద్ర సింగ్ బేడీ 56 సంవత్సరాల కిందట సెప్టెంబర్ 12 న పెనుకొండ దగ్గర గుట్టూరులో స్థాపించారు. పేరెన్నిక గల స్వచ్ఛంధ సేవా సంస్థల ప్రతినిధులు ఇక్కడ పనిచేసిన వారే. ఆ రోజుల్లో జిల్లా పేరెత్తగానే గుర్తుకొచ్చేది కరువు, క్షామం, పేదరికం. గత ఐదు దశాబ్దాలుగా జిల్లాలో కరువు నివారణ, సుస్థిరత, మానవ హక్కులు, గ్రామీణ జీవన ప్రమాణాలు, విద్య, వైద్యం, నీటి నిల్వలు, ఇంకుడు గుంతలు, వలసల నివారణ, ఇంధన పొదుపు, సాంప్రదాయేతర ఇంధన వనరుల పెంపకం, ఆహారం, సేంద్రియ వ్యవసాయం, సుస్థిర వ్యవసాయం, ఉపాధి కల్పన, జాతీయ ఉపాధి హామీ పథకం కార్యక్రమాల ద్వారా అభివృద్ధి వైపు ఉత్తమ పౌర సమాజమే లక్ష్యంగా యంగ్ ఇండియా ప్రాజెక్ట్ పనితీరు శ్లాఘించతగ్గది. వయోభారంతో యంగ్ ఇండియా ప్రాజెక్ట్ క్రియాశీలక పాత్రను నిలిపివేసింది. నిరుద్యోగంలో పెరుగుదల, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో, భారతదేశ కార్మిక మార్కెట్‌లో ఒక ముఖ్యమైన సమస్యను ఎత్తి చూపుతుంది.

స్థిరమైన ఉపాధి కనుగొనడంలో యువకులు తరచుగా ప్రత్యేకమైన సవాళ్లను ఎదుర్కొనే వారు, పెరుగుతున్న గ్రామీణ నిరుద్యోగం తో పాటుగా, పరిస్థితి మరింత ఆందో ళనకరంగా మారింది. పట్టణ కేంద్రాలతో పోల్చితే గ్రామీణ ప్రాంతాల్లో ఉద్యోగ అవకాశాలు తక్కువ. గ్రామీణ యువత కలిగి ఉన్న నైపుణ్యాలు, అందుబాటులో ఉన్న ఉద్యోగ అవకాశాల ద్వారా కోరుకునే నైపుణ్యాల మధ్య అసమతుల్యత ఉందని భావించిన నరేంద్ర బేడీ వాటి నిర్మూలనకు తన జీవితాన్ని ధారపోశారు. 1982లో ప్రాజెక్ట్ ఆధారిత పనిని విరమించి, భూమిలేని రైతులను కలుపుకొని గ్రామీణ కార్మికులను వారి చట్టబద్ధ హక్కుల కోసం సంఘటితం చేయాలని వైఐపి నిర్ణయించింది. ఈ నిర్ణయం కారణంగా భాగస్వామ్య ప్రాజెక్ట్ రద్దయినప్పటికీ, డచ్ దాత సంస్థ నోవిబ్ స్వతంత్రంగా పరిశీలన చేసి, వైఐపి హక్కుల ఆధారిత వ్యూహానికి మద్దతు ఇచ్చింది.పని హక్కు డిమాండ్‌కు రూపం1980ల దశాబ్దం మొత్తం యంగ్ ఇండియా ప్రాజెక్టు ఆంధ్రప్రదేశ్ అంతటా గ్రామీణ కార్మిక సంఘాలను, భూ పోరాటాలను నిర్మించింది. 1985 నాటికి ఒక విషయం స్పష్టమైంది---కనీస వేతనాలతో, హామీగల ఉపాధి లేకుండా గ్రామీణ పేదరికాన్ని నిర్మూలించడం అసాధ్యం. 1986లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సహకారంతో, జాతీయ గ్రామీణాభివృద్ధి సంస్థలో వైఐపి ఒక జాతీయ సదస్సును నిర్వహించింది. "గ్రామీణ కార్మికులకు పని హక్కును చట్టబద్ధం చేయాల్సిన అవసరం"పై జరిగిన ఈ సదస్సులో ఏకగ్రీవంగా ఒక నిర్ణయానికి వచ్చారు- పేదరిక నివా రణకు చట్టబద్ధ ఉపాధి హామీ తప్పనిసరి. ఆ కాలంలో ఉపాధిని హక్కుగా కాకుండా దయాపూర్వక సంక్షేమంగా చూసే విధానాలకు ఇది ఒక విప్లవాత్మక ఆలోచన.ఢిల్లీ వరకు పోరాటం1987లో వైఐపి నేతృత్వంలోని ఐదు ఎన్‌జీఓల ప్రతినిధి బృందం అప్పటి ప్రధాని రాజీవ్ గాంధీని కలిసి, పని హక్కు ను చట్టబద్ధం చేయవలసిన అవసరాన్ని వివరించింది. రాజీవ్ గాంధీ ఈ వాదనను అంగీకరించి, రెండవ జాతీయ కార్మిక కమిషన్ ఛైర్మన్‌గా ఉన్న ప్రొ హనుమంతరావును ఈ సిఫారసును కమిషన్ నివేదికలో చేర్చాలని కోరారు. 1988లో గ్రామీణ కార్మికులకు పని హక్కు కమిషన్ నివేదికలో ప్రధాన సిఫారసుగా చేర్చబడింది. 1992లో వైఐపి మరో ముందడుగు వేసి, ఆరు జిల్లాల గ్రామీణ కార్మికుల నుంచి సేకరించిన లక్షా నలభై వేల సంతకాలను కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రికి సమర్పించింది. అయితే 1990ల ప్రారంభంలో దేశం ఎదుర్కొన్న ఆర్థిక సంక్షోభం కారణంగా చట్ట రూపకల్పన ముందుకు సాగలేదు. అయినప్పటికీ, ఈ ఆలోచన విధాన చర్చల కేంద్రంలోకి ప్రవేశించింది. 2004లో కాంగ్రెస్ నేతృత్వంలోని యుపీఏ తిరిగి అధికారంలోకి రావడంతో కీలక మలుపు ఏర్పడింది. సోనియా గాంధీ రెండవ జాతీయ కార్మిక కమిషన్ సిఫారసులను తిరిగి ముందుకు తీసుకువచ్చారు. దాని ఫలితంగా 2005లో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం అమలులోకి వచ్చింది. చట్టాన్ని తీసుకొచ్చినందుకు యుపీఏ ప్రభుత్వం కచ్చితంగా కీర్తి పొందాల్సిందే. కానీ పని హక్కు అనే ఆలోచనను రూపొందించి, దానిని పదునుపెట్టి, రెండు దశాబ్దాలకు పైగా నిరంతరంగా ముందుకు నడిపింది వైఐపి అనే నిజాన్ని గుర్తించాల్సిన అవసరం ఉంది. ఎంఎన్‌ఆర్‌ఈజీఏ వ్యవసాయ సంక్షోభాలు, ఆర్థిక సమస్యల నేపథ్యంలో కోట్లాది గ్రామీణ కుటుంబాలకు రక్షణ కవచంగా నిలిచింది. అయితే ఇటీవల కాలంలో బడ్జెట్ పరిమితులు, వేతనాల ఆలస్యం, లక్ష్యాధారిత ఆస్తి సృష్టిపై పెరిగిన దృష్టి కారణంగా దీని డిమాండ్ ఆధారిత స్వభావం బలహీనపడింది. లీకేజీలను అడ్డుకోవడానికి సాంకేతిక సంస్కరణలు తీసుకొచ్చినా, తగిన నిధులు లేకపోవడం వల్ల పని అవకాశాలు పరిమితం అవుతున్నాయి. బాధ్యత కిందకు నెట్టబడింది, కార్మికులు పని డిమాండ్ చేయాలి, రాష్ట్రాలు అదనపు నిధుల కోసం కేంద్రాన్ని ఒత్తిడి చేయాలి, అయితే నిధుల నియంత్రణ మాత్రం కేంద్రం చేతిలోనే ఉంది.ఉపాధి హామీ, పని హక్కు కోసం యంగ్ ఇండియా ప్రాజెక్ట్ దీర్ఘకాల పోరాటానికి నాయకత్వం వహించిన నరేందర్ బేడీ 2025 జనవరిలో కన్ను మూ శారు. కానీ ఆయన నెలకొల్పిన వారసత్వం ఒక చట్టం మాత్రమే కాదు. మార్పును తెచ్చే చట్టాలు పై నుంచి వచ్చే దయ వల్ల కాదు, పునాది స్థాయి ఉద్యమాల వల్ల పుడతాయి గుర్తింపే. ఎంఎన్‌ఆర్‌ఈజీఏ అర్థవంతంగా కొనసాగాలంటే, అది అక్షరార్థంగానూ ఆత్మార్థంగానూ బల పడాలి. పని హక్కు సులభంగా దక్కింది కాదు, అది మౌనంగా నిష్క్రమిస్తే రాబోయే రోజుల్లో అనర్థాలు తెచ్చుకున్నట్లే. పౌర స్పందన వేదిక అధ్యక్షులు ప్రొ గంగంపల్లి వెంకట శివారెడ్డి, ప్రజా ఉద్యమాల ఐక్య వేదిక ప్రాంతీయ సమన్వయకర్త డా ముచ్చుకోట సురేష్ బాబు, గణేష్ అయ్యర్ తదితరులు నివాళులు అర్పించారు.

# ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలి

**- పుట్టపర్తిలో కాంగ్రెస్ పార్టీ నిరాహార దీక్ష**
**- నిరుపేదల కడుపు కొట్టేందుకు బీజేపీ యత్నం**
**- ఉపాధి హామీ పథకానికి మహాత్మాగాంధీ పేరును కొనసాగించాలి**
**- డీసీసీ అధ్యక్షులు కేఎస్. షానవాజ్ డిమాండ్**





**శ్రీ సత్య సాయి బ్యూరో – సూర్య వాస్తవం :** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి పేరు మార్చడం ముమ్మాటికి కుట్రే అని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు షాన్ వాజ్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ మధుసూదన్ రెడ్డిలు మండిపడ్డారు.. భారత దేశానికి స్వాతంత్రం తెచ్చిపెట్టి నేడు దేశంలో ప్రజలు స్వేచ్ఛగా జీవిస్తున్నారంటే దానికి కారణం జాతిపిత మహాత్మా గాంధీ, జవహర్లాల్ నెహ్రూ లాంటి మహెూన్నత మైన యోధులే కారణమని వారు కొనియాడారు.. మహాత్మా గాంధీ గుర్తుగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 2006లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరిట నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపాలని కరువు నుండి వారిని కాపాడాలని పథకాన్ని ప్రవేశపెట్టి 100 రోజుల పని దినాన్ని కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కుతుందన్నారు.. దొడ్డిదారుల్లో అధికారంలో చలామణి అవుతున్న బిజెపి కూటమి జాతిపితను ఆగౌరవ పరిచేందుకు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు.. 90 శాతం కేంద్ర ప్రభుత్వం 10% రాష్ట్ర ప్రభుత్వం వాటాల నిష్పత్తితో కాంగ్రెస్ ప్రభుత్వం ఉపాధి హామీ పనుల్ని ప్రారంభించగా ప్రజలకు ఎంతో మేలు చేకూరిందని తెలిపారు.

ప్రస్తుతం బిజెపి ప్రభుత్వం పథకాన్ని నిర్వీర్యం చేసే కుట్రలో భాగంగా 60 శాతం మాత్రమే నిధులను కేంద్రం భరిస్తుందని 40 శాతం నిధులు రాష్ట్ర ప్రభుత్వం భరించాలని షరతు పెట్టడం వల్ల పథకం మొత్తమే ప్రమాదంలో పడిందన్నారు.. ఇది దురుద్దేశపూర్వకంగా ప్రజలను వంచించడానికి పథకానికి పేరు మార్చి గ్రామీణ ప్రాంతాల ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్నారని ధ్వజమెత్తారు.. ఎన్డీఏ కూటమి పరిపాలన ఎన్నాళ్లు లేదన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని ప్రజల్లో ఇప్పటికే తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అవుతుందని ప్రజలు అన్ని విషయాలు గమనిస్తున్నారని వారు తెలిపారు.. ఇప్పటికైనా బిజెపి ప్రభుత్వం బుద్ధి తెచ్చుకొని జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యధావిధిగా కొనసాగిస్తూ జాతిపిత మహాత్మా గాంధీ పేరుతోనే కొనసాగించాలని కాంగ్రెస్ పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు.బీజేపీ అప్రజాస్వామిక పరిపాలనతో దేశం నాశనం అవుతుందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం ప్రజలకి నష్టం కలిగిస్తున్న కూడా కూటమిలో ఉన్న చంద్రబాబు మోడీని నీలాదీయకపోవడం సిగ్గుచేటు అని దుయ్య బాట్టారు. నిరసన కార్యక్రమంలో పీసీసీ ఉపాధ్యక్షులు కోట సత్యం, ధర్మవరం మాజీ ఇంచార్జ్ అశ్వర్ధ నారాయణ, పీసీసీ సభ్యులు నిసార్, కాటమయ్య, గౌస్ భాష, భరణి, బాబు, బెల్లం నజీర్, చంద్రకాంత్, సురేంద్ర పీసీసీ సభ్యులు నిసార్, కాటమయ్య, అనిల్, అల్లబాకాష్, పరేష్, సమీల, తాహిర్ జిల్లా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అమ్మవారిశాలలో ప్రాకారోత్సవం

**వేంపల్లె – సూర్య వాస్తవం:** కడప జిల్లా వేంపల్లె పట్టణం లోని మెయిన్ బజార్లో వెలసిన 121 సంవత్సరాలు చరిత్ర గల శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో ధనుర్మాసం పూజలు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నామని ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు తోటంశెట్టి చంద్రశేఖర్ తెలిపారు. ధను ర్మాసం పూజల్లో భాగంగా సోమవారం ఆర్యవైశ్య మహిళా మండలి ఆధ్వర్యంలో గోదాదేవికి కూడారై ఉత్సవం భక్తీ శ్రద్ధలతో నిర్వహించా మని ఆర్యవైశ్య మహిళా మండలి అధ్యక్షురాలు బచ్చు భాగ్యేశ్వరమ్మ తెలిపారు. ఆలయ అర్చకులు ఇంద్రకంటి ప్రసాద్ శర్మ సిద్ధాంతి నేతృత్వంలో గోదాదేవికి వేద మంత్రోచ్చారణతో నక్షత్ర హారతి, కుంభహారతి, మహా మంగళ హారతి ఇచ్చారు. అనంతరం తిరుప్పావై పాశురాన్ని ఆలపించారు. అలాగే శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరిదేవికి విశేష పూజలు నిర్వహించారు. మహిళా మండలి ఆధ్వర్యంలో ఆర్యవైశ్య మహిళలచే గోదాదేవికి పిండి వంటలు సమర్పించారు. అలాగే వాసవి మాతను పల్లకిలో కూర్చోబెట్టి భుజాల మీద ఆలయంలో ప్రాకారోత్సవం నిర్వహించినట్లు తెలిపారు.వేంపల్లె ఆర్యవైశ్య మహిళా మండలి సభ్యులు గోదాదేవి పాటలు పాడి భక్తిని చాటుకున్నారు. ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంక రించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అంద జేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు మిట్టా మోహన్ రావు,ఆర్యవైశ్య సంఘం,ఆర్యవైశ్య యువజన సంఘం,శ్రీ వాసవి కళ్యాణ మండపం,ఆర్యవైశ్య మహిళా మండలి, తదితర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



# సంక్రాంతి సంబరాలు సంతోషంగా జరుపుకోవాలి



**ప్రొద్దుటూరు – సూర్య వాస్తవం:** సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ప్రజలు ఆనందోత్సాహాలతో, శాంతియుత వాతావరణంలో పండుగను జరుపుకోవాలని ప్రొద్దుటూరు సబ్ డివిజనల్ పోలీసు అదికారి పి.భావన తెలిపారు. పండుగ సందర్భంగా శాంతి భద్రతలు, ట్రాఫిక్ నియంత్రణ, నేర నివారణ చర్యలపై ప్రత్యేక దృష్టి సారించి తగిన ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. ప్రజలు గాలిపటాలు ఎగురవేసేటప్పుడు నైలాన్ లేదా చైనా మాంజా వంటి ప్రమాదకర దారాలను వినియోగించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇండ్ల ముందర ఆడవారు ముగ్గులు వేసే సమయంలో ద్విచక్ర వాహనదారులు సౌండ్ చేసుకుంటూ అసౌకర్యం కలిగించిన వారి పట్ల కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కోడి పందేలు, జూదం వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పండుగ కు ఊరు వెళ్ళే వారు జాగ్రత్తగా ఉండాలని కెమరాలు తప్పకుండా ఏర్పాటు చేసుకోవాలని విలువైన వస్తువులను ఇంట్లో పెట్టుకోవద్దని కోరారు. ప్రజలు ఏవైనా అత్యవసర పరిస్థితులు గమనించినట్లయితే వెంటనే సమీప పోలీస్ స్టేషన్ లేదా డయల్ 100 / 112 కు సమాచారం ఇవ్వాలని కోరారు. ప్రజల సహకారంతోనే పండుగను సురక్షితంగా, సంతోషంగా జరుపుకోవాలని కోరారు. పోలీసు వారి నిభందనలు పాటించాలని, పోలీసులకు ప్రజలు సహకరించాలని ప్రొద్దుటూరు డిఎస్పీ భావన కోరుతూ ప్రజలకు ముందస్తుగా ప్రొద్దుటూరు సబ్ డివిజన్ పోలీస్ శాఖ తరపున ప్రజలందరికీ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేసినారు.

# పట్టణ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు

### - రాయచోటి అర్బన్ సీఐ బివి.చలపతి



**అన్నమయ్య బ్యూరో– సూర్య వాస్తవం:** సంక్రాంతి పండుగను పురస్కరించుకొని రాయ చోటి మండల ప్రజలందరికీ రాయచోటి పోలీస్ శాఖ హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తోంది. సంక్రాంతి పండుగ అనేది కుటుంబ సభ్యులతో కలిసి ఆనం దంగా, శాంతియుతంగా, సంప్రదాయ బద్ధంగా జరుపుకునే మహత్తరమైన పండుగ. అయితే ఈ పండుగను అవాంఛనీయమైన, అసాంఘిక కార్యకలా పాలకు వేదికగా మార్చకూడదని పోలీస్ శాఖ ప్రజలను విజ్ఞప్తి చేస్తోంది. ముఖ్యంగా సంక్రాంతి పండుగ సందర్భంలో కోడిపందెం, మట్కా, జూదం, ప్రజా శాంతి భద్రతలకు భంగం కలిగించే ఇతర చట్ట విరుద్ధ చర్యలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్పష్టంగా తెలియజేయ బడుతుంది. ఇలాంటి అక్రమ కార్యక్రమాలపై పోలీస్ శాఖ నిరంతర నిఘా ఏర్పాటు చేసి, ప్రత్యేక బృందాలతో తనిఖీలు నిర్వహించ నుంది. చట్టాన్ని అతిక్రమించే వారిపై ఎలాంటి సడలింపులు ఉండవని హెచ్చరిస్తోంది. కావున రాయచోటి మండల ప్రజలందరూ సంక్రాంతి పండుగను కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా, శాంతి యుతంగా చట్టాన్ని గౌరవిస్తూ సంప్రదాయ విలువలను కాపాడుతూ జరుపుకోవాలని రాయచోటి పోలీస్ శాఖ హృదయపూర్వకంగా కోరుకుంటోంది. ప్రజల సహకారంతోనే శాంతి భద్రతలు సాధ్యమ వుతాయని, ఎవరైనా అక్రమ కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు గమనిస్తే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేస్తోంది.

# సంక్రాంతి సంబరాలు సంతోషంగా జరుపుకోవాలి

### - రాయచోటి సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ కృష్ణమోహన్



**అన్నమయ్య బ్యూరో – సూర్య వాస్తవం:** సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ప్రజలు ఆనందోత్సాహాలతో, శాంతియుత వాతావరణంలో పండుగను జరుపు కోవాలని రాయచోటి సబ్ డివిజనల్ పోలీసు అదికారి కృష్ణ మోహన్ తెలిపారు. పండుగ సందర్భంగా శాంతి భద్రతలు, ట్రాఫిక్ నియంత్రణ, నేర నివారణ చర్యలపై ప్రత్యేక దృష్టి సారించి తగిన ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. ప్రజలు గాలిపటాలు ఎగుంవేసేటప్పుడు నైలాన్ లేదా చైనా మాంజా వంటి ప్రమాదకర దారాలను వినియో గించ కుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇండ్ల ముందర ఆడవారు ముగ్గులు వేసే సమయంలో ద్విచక్ర వాహనదారులు సౌండ్ చేసుకుంటూ అసౌకర్యం కలిగించిన యెడల వారి పట్ల కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కోడిపందేలు, జూదము వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పండుగకు ఊరు వెళ్ళే వారు జాగ్రత్తగా ఉండాలని కెమరాలు తప్పకుండా ఏర్పాటు చేసుకోవాలని విలువైన వస్తువులను ఇంట్లో పెట్టుకోవద్దని కోరారు. ప్రజలు ఏవైనా అత్యవసర పరిస్థితులు గమనించిన ట్లయితే వెంటనే సమీప పోలీస్ స్టేషన్ లేదా డయల్ 100 / 112 కు సమాచారం ఇవ్వాలని కోరారు. ప్రజల సహకారంతోనే పండుగను సురక్షితంగా, సంతోషంగా జరుపుకోవాలని కోరారు. పోలీసు వారి నిభందనలు పాటించాలని, పోలీసులకు ప్రజలు సహకరించాలని రాయచోటి డిఎస్పి కృష్ణమోహన్ కోరుతూ ప్రజలకు ముందస్తుగా రాయచోటి డివిజన్ పోలీస్ శాఖ తరపున ప్రజలందరికీ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేసారు..

# పోలీస్ సంక్షేమానికి కృషి చేయండి....!

**- ఏపీ పోలీస్ ఆఫీసర్స్ అసోసియేషన్**
**- పోలీస్ ఆఫీసర్స్ డైరీని ఆవిష్కరించిన డీజీపీ హరీష్ కుమార్ గుప్తా**




**అమరావతి – సూర్య వాస్తవం :** పోలీస్ సిబ్బంది, వారి కుటుంబాల సంక్షేమానికి పోలీసు శాఖ కృషి చెయ్యాలని ఏపీ పోలీస్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రెసిడెంట్ జనకుల శ్రీనివాసరావు, రాష్ట్ర ఈ. సి మెంబెర్ తలారి పెద్దయ్య రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా ను కోరారు. ఆదివారం నాడు వారు రాష్ట్ర డిజిపి కార్యాలయంలో డీజీపి ను మర్యాదపూర్వకంగా కలిసి రాష్ట్ర పోలీసు ఆఫీసర్స్ అసోసియేషన్ డైరీ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా మాట్లాడుతూ.... ఈ సంవత్సరం నుండి కొత్తగా పోలీస్ సిబ్బంది కీ సంబందించిన సంక్షేమం దృష్టిలో ఉంచుకొని సీపీసీ క్యాంటీన్లకు కొత్తగా స్మార్ట్ కార్డులు మంజూరు చేస్తామన్నరు. ఈ సంవత్సరం సిబ్బంది అందరికి కొత్తగా స్టిత్చాబుల్ యూనిఫామ్ క్లాత్ అందరికీ ఒకే విధంగా ఉండే విధంగా ప్రతి సీపీసీ క్యాంటిన్లో ఉంచాలని ప్రతిపాదన చేశామన్నారు. ప్రతి ఒక్కరికి ఒకే ఐడి కార్డు ఉండే విధంగా పదవి విరమణ తరువాత పోలీసులకు కూడా ఐడి కార్డు ఉండే విధంగా చూస్తామని హామీ ఇచ్చారు. హైదరాబాద్ హెడ్ ఆఫీస్ లోని సువిధ క్యాంటీన్ విధంగా రాష్ట్రంలో కూడా మంగళగిరి హెడ్ ఆఫీస్ లో కూడా ఒక సువిధ క్యాంటీన్ ను ప్రారంభిస్తామని తద్వారా సిబ్బందికి ఇంటిలో ఏ వస్తువు అవసరం ఉన్నా వారు ఆర్డర్ పెట్టగానే వారి ఇంటికి డెలివరీ అయ్యేవిధంగా చూస్తామని తెలియజేశారు.మంగళగిరిలో హెడ్ ఆఫీస్ విధులకు కీ వచ్చినప్పుడు సిబ్బంది పురుషులు విశ్రాంతి తీసుకోవడానికి విహారి ఉన్నట్లుగా మహిళలు పోలీసులు కు కూడా ఒక విశ్రాంతి భవనము త్వరలో ప్రారంభి స్తామని అదేవిధంగా ఆరోగ్యం పరంగా ఇన్సూరెన్స్‌లు చేపిస్తూ వారి కుటుంబ మంతా ఆరోగ్యంగా రక్షణగా ఉండే విధంగా హెల్త్ ఇన్సూరెన్స్ లు, భద్రత కల్పిస్తామని తెలిపారు. అలాగే ఏ పి ఎస్ పి సిబ్బంది కి సంబంధించిన కన్వర్షన్ విషయం సంబంధించి గతంలో ఏపీఎస్పీ నుంచి ఏఆర్ కు కన్వర్షన్ అనేది 100శాతం ఉండేది దాని ఒకసారి మినహాయించి 100% ఇస్తే ఎంతో కాలంగా ఎదురు చూసే సిబ్బంది కీ న్యాయం జరుగుతుందని ఏపీ పోలీస్ ఆఫీసర్స్ అసోసి యేషన్ సభ్యులు కోరారు.అందులో భాగంగా ఒకసారి ఎస్ ఎల్ ఆర్ బి చైర్మన్, ఎల్ ఐ అడిషనల్ డిజిపితో మాట్లాడిన తరువాత నిర్ణయం తీసుకుంటామని డిజిపి తెలిపారు.



# కదిరిలో భారీగా పోలీసుల కార్డెన్ సెర్చ్

**- రికార్డులు లేని ద్విచక్రవాహనాలు స్వాధీనం**






**శ్రీ సత్య సాయి బ్యూరో – సూర్య వాస్తవం :** శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ ఎస్.సతీష్ కుమార్ ఆదేశాల కదిరి పట్టణంలో సోమవారం తెల్లవారుజామున కదిరి పట్టణం లోని నిజామాబాద్ కాలనీలో డిఎస్పి శివన్నారాయణ స్వామి ఆధ్వర్యంలో పోలీసులు పెద్ద ఎత్తున కార్డెన్ అండ్ సెర్చ్ నిర్వహించారు. ఉదయం 04 గంటల నుంచి 08 గంటల వరకు కొనసాగిన సోదాల్లో 120 మంది పోలీసుల పాల్గొన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు అవకాశం ఉన్న ప్రాంతాలు, అనుమానితుల నివాసాలు క్షుణ్ణంగా తనిఖీ చేశారు. సరైన ధ్రువపత్రాలు లేని ... ద్విచక్ర వాహనాలు ... ఆటో స్వాధీనం చేసుకున్నారు. కదిరి డి.ఎస్.పి శివ నారాయణస్వామి, పట్టణ సిఐ నారాయణరెడ్డి నేతృత్వంలో కదిరి పట్టణంలోని నిజాంవలి కాలనీలో పోలీస్ అధికారులు, స్పెషల్ పార్టీ మరియు, స్థానిక పోలీస్ సిబ్బంది సోమవారము ఉదయము 04 గంటల నుంచి 08 గంటల వరకు కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఈ కార్డెన్ అండ్ సెర్చ్ కార్యక్రమంలో సిఐలు ముదిగుబ్బ పియస్ శివ రాముడు సబ్ డివిజన్‌లో ఉన్న ఎస్సైలు పోలీస్ సిబ్బంది మొత్తం 120 మంది పోలీసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీఎస్పీ శివ నారాయణస్వామి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు కదిరి పట్టణంలోనే నిజాం వల్లి కాలనీలో కార్డెన్ అండ్ సెర్చ్ నిర్వహించడం జరిగింద న్నారు. రౌడీ షీటర్లు ట్రబుల్ మోంగర్స్ అనుమానిత ఇళ్లల్లో క్షుణంగా తనిఖీలు నిర్వహించమన్నారు.

వివిధ కేసులలో ఉన్న వారికి గట్టిగా కౌన్సిలింగ్ ఇచ్చాను అన్నారు. మీ ప్రవర్తనలో మార్పు రావాలని లేదంటే పోలీస్ శాఖ పరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి ఇంటిలో నివసిస్తున్న వ్యక్తుల వివరాలు, ఆధార్ కార్డులను తనిఖీ చేశామన్నారు. అలాగే వాహనాలు, వాటి సంబంధిత ధ్రువపత్రాలను కూడా పరిశీలించినట్లు చెప్పారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగానే ఈ తనిఖీలు చేపట్టామని, అసాంఘిక కార్య కలాపాలకు అవకాశం ఉన్న ప్రాంతాలు, అనుమానితుల నివాసాలను క్షుణ్ణంగా తనిఖీ చేసినట్లు తెలిపారు. ఈ తనిఖీలలో సరైన ధ్రువపత్రాలు లేని 65 ద్విచక్ర వాహనాలు, 16 ఆటోను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. వాహనదారులు తప్పనిసరిగా చెల్లుబాటు అయ్యే ధ్రువపత్రాలు కలిగి ఉండాలని, మద్యం సేవించి వాహనాలు నడిపితే వాహనాలను సీజ్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల అక్రమ రవాణా, విక్రయాలు, వినియోగంపై మోపుతున్నామని తెలిపారు. సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రజలు సాంప్రదాయ క్రీడలు, వంటి పోటీలను చట్టపరిధిలో నిర్వహించు కోవాలని, పేకాట, కోడిపందాలు వంటి జూద క్రీడలు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చ రించారు. ఎవరైనా అనుమానాస్పదంగా నివసిస్తున్న వ్యక్తులు లేదా చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై సమాచారం ఉన్నట్లయితే వెంటనే పోలీసులకు తెలియజేయాలని సూచించారు. సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక

# అర్జీల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి పెట్టి పనిచేయాలి

**- జిల్లా రెవెన్యూ అధికారి మధుసూదన్ రావు**
**- 25 మండలాల నుండి వచ్చిన అర్జీదారులకు తాగునీరు, నీడ సౌకర్యాలను కల్పించిన జిల్లా కలెక్టర్**



**అన్నమయ్య బ్యూరో – సూర్యవాస్తవం:** మదనపల్లి కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో సోమవారం అన్నమయ్య జిల్లా మదనపల్లి ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ఆయా మండలాల నుంచి వివిధ రకాల సమస్యలతో వచ్చిన అర్జీదారుల నుండి జిల్లా రెవెన్యూ అధికారి మధుసూదన్ రావు అర్జీలను స్వీకరించారు. జిల్లా రెవెన్యూ అధికారి మధుసూదన్ రావు తోపాటు అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో మదనపల్లి సబ్ కలెక్టర్ చల్లాకళ్యాణి, సర్వే ఏ డి భరత్ కుమార్, ఆయా శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ......ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి పెట్టి పనిచేయాలని ఆయా శాఖల అధికారులకు డిఆర్ఓ సూచించారు. ముఖ్య మంత్రి కార్యాలయం కూడా ఫిర్యాదుల పరిష్కారం పై నేరుగా పర్యవేక్షణ చేయడం జరుగుతోందన్నారు. ప్రతి సమస్యను మరియు ప్రజల నుంచి వచ్చే ఫీడ్ బ్యాక్ ను ప్రభుత్వం సీరియస్‌గా పరిశీలిస్తుందని, కాబట్టి అధికారులందరూ ప్రాధాన్యతగా ఫిర్యాదులను నూరు శాతం పరిష్కరించాలన్నారు. ఇప్పటికే పెండింగ్లో ఉన్న బియాండ్ ఎస్ఎల్ఏ దరఖాస్తులపై వెంటనే చర్యలు తీసుకుని పరిష్కరించాలన్నారు. సమస్యను పట్టుకొని పరిష్కారం కోసం ఎంతో ప్రయాసతో ప్రజలు అధికారుల వద్దకు వస్తారని, వారి సమస్యను సావధానంగా వినాలన్నారు. సమస్య ఏమిటి, దానిని ఎలా పరిష్కరించాలన్న విషయాలపై అధికారులకు అవగాహన ఉండాలని, చిత్తశుద్ధితో ప్రజల సమస్యలను నాణ్యతగా పరిష్కరించాలని పేర్కొన్నారు. అనంతరం వివిధ సమస్యలతో వచ్చిన ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజల నుండి 266 అర్జీలను డిఆర్ఓ స్వీకరించారు. అన్నమయ్య జిల్లా మదనపల్లి లో 25 మండలాల నుండి వచ్చిన అర్జీదారులకు త్రాగునీరు, నీడ సౌకర్యాలను కల్పించిన జిల్లా యంత్రాంగం ఎన్నో వ్యయ ప్రయాసలతో, సుదూర ప్రాంతాల నుంచి జిల్లా కేంద్రం మదనపల్లికి వచ్చిన అర్జీదారులకు డిఆర్ఓ త్రాగునీరు, నీడ సౌకర్యాలను కల్పించారు.

అర్జీదారులు ఈ సౌకర్యాలను వినియోగించు కొని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అర్జీదారులు తమ సమస్యల పరిష్కారా నికి డిఆర్ఓకి వివిధ రకాల అర్జీలు సమర్పించారు. ఈ సమస్యలన్నీ నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా, మండల స్థాయి అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పుట్టపర్తి అభివృద్ధికి రింగ్ రోడ్డు కీలక మైలురాయి

## - ఆర్ అండ్ బీ శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి





**శ్రీ సత్య సాయి బ్యూరో - సూర్య వాస్తవం :** పుట్టపర్తి పట్టణ అభివృద్ధి దిశగా చేపట్టిన రింగ్ రోడ్డు నిర్మాణ పనులు నాణ్యత ప్రమాణాలతో పూర్తవ్వాలని ఆర్ అండ్ బీ శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం పుట్టపర్తి రింగ్ రోడ్డు నిర్మాణాన్ని స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డిలతో కలిసి ఆయన స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... భగవాన్ శ్రీ సత్య సాయిబాబా శతజయంతి ఉత్సవాలను పురస్కరించుకుని రూ.2.5 కోట్ల వ్యయంతో చేపట్టిన రింగ్ రోడ్డు పుట్టపర్తి పట్టణానికి ఎంతో ఉపయోగకరంగా మారుతుందని తెలిపారు. ముఖ్యంగా పుట్టపర్తి ఎయిర్‌పోర్టు రోడ్డులో రోజురోజుకూ పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యకు ఈ బైపాస్ రోడ్డు శాశ్వత పరిష్కారం అందిస్తుందని అన్నారు. రహదారి నిర్మాణ నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించిన మంత్రి... రింగ్ రోడ్డుపై గుంత తవ్వించి రహదారి పొరలు, ఉపయోగించిన మెటీరియల్‌ను పరిశీలించారు. నాణ్యతలో ఎక్కడా రాజీ పడవద్దని, ప్రజల సౌకర్యమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ... పుట్టపర్తి పట్టణానికి రింగ్ రోడ్డు ఒక వరమని, ట్రాఫిక్ సమస్యలు తగ్గడమే కాకుండా పట్టణ అభివృద్ధికి కొత్త దారులు తెరుచుకుంటాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధికి పెద్దపీట వేస్తోందని పేర్కొన్నారు. మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ... పుట్టపర్తి వంటి అంతర్జాతీయ గుర్తింపు కలిగిన ప్రాంతంలో మౌలిక వసతుల అభివృద్ధి అత్యంత అవసరమని, రింగ్ రోడ్డు నిర్మాణంతో పట్టణ రూపురేఖలు మారతాయని అన్నారు. నాణ్యమైన రహదారులు ప్రజల భద్రతకు, అభివృద్ధికి పునాది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బీ శాఖకు చెందిన ఉన్నతాధికారులు, ఇంజనీర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# అంబరాన్నంటిన సంక్రాంతి సంబరాలు

- కులాలు, మతాలకు అతీతంగా పండుగను జరుపుకోవాలి
- జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి పోలీస్ కుటుంబాలలో నిండిన నూతనోత్సాహం
- వేడుకల్లో పాల్గొన్న ఎస్పీ దంపతులు
- చట్టాన్ని గౌరవించే వారికి స్నేహితుడిగా, అతిక్రమించే వారికి సింహస్వప్నంగా ఉండాలి
- పోలీసులకు ఎస్పీ ఆదేశం



**అన్నమయ్య బ్యూరో - సూర్య వాస్తవం:** రాయచోటిలోని పోలీస్ పరేడ్ మైదానంలో సంక్రాంతి సంబరాలు అంగరంగ వైభవంగా జరిగాయి. జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్, సతీమణి ఉమా శ్రీ లక్ష్మీతో కలిసి ముఖ్య అతిథులుగా హాజరై భోగి మంటలు వెలిగించి వేడుకలను ఘనంగా ప్రారంభించారు. నిత్యం కవాతులు, శిక్షణలతో కనిపించే పోలీస్ మైదానం, సంక్రాంతి సందడితో ఒక్కసారిగా పల్లెటూరి వాతావరణాన్ని తలపించింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, సంక్రాంతి అనేది ఒక కులానికో, మతానికో పరిమితమైన పండుగ కాదని, ఇది శ్రమజీవులైన రైతుల పండుగ అని కొనియాడారు. కష్టపడి పండించిన పంట చేతికి వచ్చిన శుభవేళ, అందరూ కలిసి ఆనందాన్ని పంచుకునే గొప్ప సందర్భమని పేర్కొన్నారు. ఇలాంటి వేడుకలు పోలీసు సిబ్బందిలో విధి నిర్వహణలో కలిగే ఒత్తిడిని తగ్గించి, మానసిక ఉల్లాసాన్ని, నూతనోత్సాహాన్ని నింపుతాయని ఆయన అభిప్రాయపడ్డారు. శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులు ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండాలని ఎస్పీ ఆదేశించారు. స్టేషన్‌కు వచ్చే పేదలు, మహిళలు, వృద్ధులు, బడుగు బలహీన వర్గాల పట్ల అత్యంత మానవీయంగా వ్యవహరించాలి. పండుగ ముసుగులో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిని, చట్టాన్ని అతిక్రమించే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించవద్దని స్పష్టం చేశారు. వేడుకల్లో భాగంగా మహిళా పోలీసులు, పోలీసు కుటుంబ సభ్యులు వేసిన రంగవల్లులు (ముగ్గులు) ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ముగ్గుల పోటీలను ఎస్పీ సతీమణి ఉమా శ్రీ లక్ష్మీ ప్రారంభించి, విజేతలను ఎంపిక చేశారు. మ్యూజికల్ చైర్స్, డ్రాయింగ్ పోటీలు, తంబోలా, గోళీలు, బొంగరాల వంటి ఆటలు నిర్వహించారు. ఎస్పీ దంపతులు స్వయంగా పిల్లలతో కలిసి గాలిపటాలు ఎగురవేసి, అందరిలో ఉత్సాహాన్ని నింపారు. కార్యక్రమం చివరలో వివిధ పోటీల్లో పాల్గొన్న సిబ్బందికి మరియు వారి పిల్లలకు ఎస్పీ దంపతులు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐలు వి.జె.రామకృష్ణ, ఎం. పెద్దయ్య, ఇతర పోలీస్ అధికారులు, మహిళా పోలీసులు, హోంగార్డులు, పోలీస్ కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని పండుగను చిరస్మరణీయం చేశారు.





# ఘనంగా స్వామి వివేకానంద జయంత్యోత్సవం

- దివ్యాంగులకు డీఎస్పీ గృహోపకరణాల చేయూత
- వివేకానందుని స్ఫూర్తి - నవభారతావనికి కీర్తి
- రూరల్ సీఐ ఎన్వీ. రమణ





**పులివెందుల - సూర్య వాస్తవం**

స్వామివివేకానంద 163వ జయంత్యోత్సవాన్ని పురస్కరించుకుని, స్థానిక ముద్దనూరురోడ్డులోని వికలాంగుల కమ్యూనిటీ భవనంలో పులివెందుల పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఒక కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సిఐ, స్వామ వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి ఘననివాళులు అర్పించారు. అనంతరశీ పులివెందుల సబ్ డివిజన్ డిఎస్పి మురళి నాయక్ ఆర్థిక సహకారంతో 20 మంది దివ్యాంగులకు గృహపకరణాలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా డిఎస్పి మురళి నాయక్ సేవాస్ఫూర్తిని దివ్యాంగులు ప్రశంసించారు. తదనంతరం జై భారత్ సేవా సమితి అధ్యక్షులు ఓబులేసు ఆధ్వర్యంలో సర్వమత సమానత్వం, దేశఐక్యత, అఖండత, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వ భావనలు అందరిలో పెంపొందాలని దివ్యాంగులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈకార్యక్రమంలో వికలాంగుల నెట్ వర్క్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఇరికిరెడ్డి రఘునాథ రెడ్డి, జై భారత్ సేవాసంస్థ అధ్యక్షులు బ్రాహ్మణపల్లి ఓబులేసు, దివ్యాంగుల లీగల్ సెల్ కన్వీనర్ అడ్వకేట్ తాడిపత్రి రమణ, చాగలేటి భాస్కర్, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు బిరుసు ప్రతాప్, గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

**సింహాద్రిపురంలో..** సింహాద్రిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో స్వామి వివేకానంద 163 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి సీనియర్ నాయకుల లక్ష్మీనారాయణ రెడ్డి మాట్లాడుతూ ప్రత్యేక జనవరి 12వ తేదీ జరుపుకుంటారు ఇది ఆయన జన్మదినమే మాత్రము కాగా భారతదేశంలో జాతి యువజన దినోత్సవం కూడా పాటిస్తారు స్వామి వివేకానంద పూర్వ నామము సురేంద్రనాథ్ దత్త 1863 జనవరి 12న కోల్కత్తాలో జన్మించారు శ్రీరామకృష్ణ పరమహంస కళ్ళల్లో ప్రియ శిష్యుడుగా, వేదాంతం, యోగ శాస్త్రాలను దేశాలకు పరిచయం చేశారు 1893 లో షికాగో ప్రపంచ మతాల సమావేశంలో అమెరికా సోదరులారా అనే ప్రసిద్ధ ప్రసంగంతో ప్రపంచవ్యాప్తంగా ఖ్యాతి పొందారు భారత్లో తిరిగి వచ్చిన తర్వాత రామకృష్ణ పరమహంస మఠాన్ని కృష్ణ మిషన్ స్థాపించారు. 1902 జూలై 4న 39 సంవత్సరాల వయసులో మహాసమాధి పొందారు. 1984లో భారత ప్రభుత్వ ఆయన జన్మదినని జాతీయ యువజన దినోత్సవం గా ప్రకటించింది యువతకు దిశా నిర్దేశం చేసే ఆయన సందేశాలు ప్రపంచ వ్యాప్తంగా కార్యక్రమాలకు ప్రేరణ. కార్యక్రమంలో భాగంగా పూలమాల వేసి ఘనంగా జరుపుకోవడం. ఈ కార్యక్రమంలో పిల్లలు మాజీ కాన్వెంట్ స్కూల్ టీచర్ శ్రీనివాస్ రెడ్డి బిజెపి సీనియర్ నాకు లక్ష్మీనారాయణ రెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యుడు ద్వారకనాథరెడ్డి యూ మోర్చా బిజెపి ప్రకాష్ బీసీ మోర్చా రామాంజనేయులు ఫొటో విశ్వనాథరెడ్డి పీజీ ఓబుల్ రెడ్డి లింగాల పుల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన సిఐ రామరావు

**గుత్తి - సూర్య వాస్తవం:** గుత్తి పట్టణం అనంతపురం ఎస్పీ జగదీష్ ఉత్తర్వుల మేరకు, గుంతకల్ డీఎస్పీ శ్రీనివాసులు ఆదేశాల మేరకు గుత్తి ప్రజలకు సీఐ ఎం.రామ రావు మీడియా ద్వారా సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. సంక్రాంతి పండుగను కుటుంబ సభ్యులతో సంతోషంగా జరుపుకోవాలని, ఎలాంటి జూదాలు ఆడకూడదని, ఆ విధంగా ఆ డటం చట్ట వ్యతిరేకము అని తెలియ జేస్తున్నామని అన్నారు. అలాగే ముఖ్యంగా మీ పిల్లలు గాలిపటం పతంగులు, ఎగుర వేయున పుడు జాగ్రత్తలు తీసు కోవాలని కరెంట్ తిగలు, మిద్దెలపైన నుండి జారిపడటం వంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాలని కోరుతున్నామని అన్నారు.



# నాణ్యతలేని మాంసం విక్రయాలపై ఆందోళన

## - మాంసం విక్రయదారులకు డిప్యూటీ ఎంపీడీవో చంద్రమౌళి హెచ్చరిక



**కనేకల్ - సూర్య వాస్తవం :** కనేకల్ గ్రామంలో కొంతమంది మాంసం విక్రయదారులు గ్రామ పంచాయతీ నిబంధనలు, వెటర్నరీ శాఖ ఆదేశాలను విస్మరిస్తూ నాణ్యతలేని మాంసాన్ని అధిక ధరలకు విక్రయిస్తున్నారనే ఆరోపణలపై గ్రామస్థుల్లో తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. నాసిరకం మాంసం విక్రయాల కారణంగా ప్రజలకు ఆరోగ్య సమస్యలు తలెత్తడంతో పాటు పరిసరాల పరిశుభ్రత కూడా దెబ్బతింటోందని గ్రామస్తులు వాపోయారు. ఈ అంశంపై స్థానికులు సోమవారం పీజీఆర్ఎస్‌లో వినతిపత్రం సమర్పించి అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. గ్రామ పంచాయతీ లైసెన్సు కలిగిన వారే మాంసం విక్రయాలు చేపట్టాలని, వెటర్నరీ సర్టిఫికెట్ లేకుండా మాంసం విక్రయాలను అనుమతించకూడదని ప్రజలు అధికారులకు కోరారు. అలాగే నిబంధనలు ఉల్లంఘించే విక్రయదారులపై కఠిన చర్యలు తీసుకుని లైసెన్సులు రద్దు చేయాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో కనేకల్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో డిప్యూటీ ఎంపీడీవో మరియు మేజర్ పంచాయతీ ఇంచార్జ్ కార్యదర్శి చంద్రమౌళి అధ్యక్షతన మాంసం విక్రయదారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రజా ఆరోగ్యంతో రాజీ పడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. నాణ్యమైన మటన్, చికెన్ మాత్రమే విక్రయించాలని, దుకాణాల వద్ద తప్పనిసరిగా పరిశుభ్రత పాటించాలని సూచించారు. గ్రామ పంచాయతీ నిబంధనలు, వెటర్నరీ శాఖ మార్గదర్శకాలను అతిక్రమిస్తే ఎవరైనా సరే కఠిన చర్యలు తప్పవని చంద్రమౌళి హెచ్చరించారు. పరిశుభ్రత లోపించిన దుకాణాలను తక్షణమే మూసివేయడంతో పాటు లైసెన్సు రద్దు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రజా ఆరోగ్యంపై నిర్లక్ష్యం వహించిన వారిపై ఉపేక్షించేది లేదని ఆయన మరోసారి స్పష్టం చేశారు. ఈ సమస్యపై మండల తహసిల్దార్, గ్రామ పంచాయతీ మరియు వెటర్నరీ శాఖ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారన్నది గ్రామస్తుల్లో ఆసక్తికరంగా మారింది.

# దళారులకు చెక్

- కనేకల్‌లో కందులను నేరుగా ప్రభుత్వం కొనుగోలు
- రైతు-ప్రభుత్వం మధ్య నేరుగా లావాదేవీలు
- కంది కొనుగోలు కేంద్రాన్ని రైతులు ఉపయోగించుకోండి
- హనుమంత్ రెడ్డి



**కనేకల్- సూర్య వాస్తవం:** వ్యవసాయ రంగం తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్న ఈ సమయంలో కనేకల్‌లో కందుల కొనుగోలు కేంద్రం ప్రారంభం కావడం రైతులకు ఊరట కలిగించే పరిణామంగా నిలిచింది. మార్కెట్‌లో ధరల అస్థిరతతో ఇబ్బందులు పడుతున్న కంది రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం ప్రాధాన్యత సంతరించుకుంది. రాయదుర్గం ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు ఆదేశాల మేరకు, రాయదుర్గం మార్కెట్ యార్డ్ చైర్మన్ హనుమంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాయదుర్గం నియోజకవర్గంలో రైతుల అవసరాలను పరిగణనలోకి తీసుకుని రాయదుర్గం, హిరేహాల్, కనేకల్ మండలాల్లో మూడు కందుల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇటీవల వరి కొనుగోళ్లలో ప్రభుత్వం చూపిన చురుకుదనం రైతుల్లో నమ్మకాన్ని పెంచిందని చెప్పాలి. గత డిసెంబర్ 2న ప్రారంభించిన వరి కొనుగోలు కేంద్రాల ద్వారా 25 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి, రూ.60 కోట్లను 24 గంటల్లో రైతుల ఖాతాల్లో జమ చేయడం పాలనా సమర్థతకు ఉదాహరణగా నిలిచింది. ఈ అనుభవాన్ని కందుల కొనుగోళ్లలోనూ అమలు చేయాలన్న ఉద్దేశం స్పష్టంగా కనిపిస్తోంది. ప్రస్తుతం బహిరంగ మార్కెట్‌లో కందుల ధర క్వింటాల్‌కు రూ.6,000 నుంచి రూ.6,500 మధ్యనే ఉండటంతో రైతులు నష్టపోతున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం క్వింటాల్‌కు రూ.8,000 మద్దతు ధర ప్రకటించి నేరుగా కొనుగోలు చేపట్టడం రైతుల ఆదాయానికి భరోసా కల్పించే చర్యగా భావించాలి. దళారుల జోక్యం తగ్గించి రైతు--ప్రభుత్వం మధ్య నేరుగా లావాదేవీలు జరగడం ఈ విధానంలోని ప్రధాన లాభం. అయితే కొనుగోలు కేంద్రాల ఏర్పాటు మాత్రమే సరిపోదు. సక్రమమైన నిర్వహణ, తూకం- చెల్లింపుల్లో పారదర్శకత, రైతులకు అనవసర ఆలస్యం లేకుండా లావాదేవీలు జరగడం కీలకం. వరి కొనుగోళ్లలో ప్రభుత్వం సాధించిన విశ్వాసాన్ని కందుల కొనుగోళ్లలోనూ నిలబెట్టు కోవాల్సిన బాధ్యత అధికార యంత్రాంగంపై ఉంది. రాష్ట్రంలో ఎక్కడా కందుల కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకముందే రాయదుర్గం నియోజకవర్గంలో ఈ కేంద్రాన్ని ప్రారంభించడం రాజకీయ సంకల్పాన్ని చూపిస్తోందని స్థానిక రైతుల అభిప్రాయ పడుతున్నారు. ఇది కేవలం ఒక కొనుగోలు కేంద్రం ప్రారంభం మాత్రమే కాకుండా, రైతుల పట్ల ప్రభుత్వ విధాన దృక్పథన్ని ప్రతిబింబించే చర్యగా చూడాలి. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి, ఉప్పర సంఘం డైరెక్టర్ ఆనంద్ రాజులు, మార్కెట్ యార్డ్ చైర్మన్ గుడిసెలపల్లి హనుమంత్ రెడ్డి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ రైతు డిపో చాంద్ బాషా, మాజీ మండల కన్వీనర్ లాలెప్ప, కవిట్ మాబు, షేక్ ముజ్జు, వరుణ్, ఫక్రుద్దీన్, పెద్ద ఎత్తున రైతులు పాల్గొన్నారు.

## యువతకు స్ఫూర్తి ప్రదాత స్వామి వివేకానంద

### - టిడిపి ఇన్‌ఛార్జి బీటెక్ రవి



**పులివెందుల – సూర్య వాస్తవం:** స్వర్గీయ స్వామి వివేకానంద కారణజన్ముడు, యుగపురుషుడు, యువతకు స్ఫూర్తి ప్రదాత అని టిడిపి పులివెందుల ఇంచార్జ్ బీటెక్ రవి కొనియాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామి వివేకానంద ప్రఖ్యాత భారతీయ ఆధ్యాత్మిక నాయకుడని, రామకృష్ణ పరమహంస ప్రియ శిష్యుడని,రామకృష్ణ మఠం వ్యవస్థాపకుడు అని,గొప్ప సంఘసంస్కర్త, దేశభక్తుడు అని కీర్తించారు. భారతదేశాన్ని ప్రేమించి, నిద్రాణమై ఉన్న భారతీయ సమాజాన్ని జాగృతం చేసి,భారతీయ సంస్కృతి సాంప్రదాయాల విశిష్టతను అమెరికా, ఇంగ్లాండ్ తదితర పాశ్చాత్య దేశాలలో చాటిచెప్పిన భారతమాత ముద్దుబిడ్డ స్వామి వివేకానంద. మహాత్మా గాంధీ సుభాష్ చంద్రబోస్ లాంటి ఎందరో మహనీయులు వివేకానందుని సూక్తులతో స్ఫూర్తిని పొందారు. లేవండి! మేల్కొనండి! గమ్యం చేరే వరకు విశ్రమించకండి! ఇలాంటి సూక్తుల ద్వారా స్వామి వివేకానంద భారతదేశ యువతకే కాక ప్రపంచ యువతకి స్ఫూర్తి ప్రధాత అయ్యారు. దేశానికి యువతే పునాది. సనాతన భారతీయ ధర్మాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప తత్వవేత్త, తన ఉపన్యాసాలతో జగతిని జాగృతం చేసిన మహామేధావి శ్రీ స్వామి వివేకానంద జయంతి సందర్భంగా.. యువతి యువకులందరికీ జాతీయ యువజన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## ఈశ్వరమ్మకు శ్రద్ధాంజలి ఘటించిన తులసి రెడ్డి



**వేంపల్లి – సూర్య వాస్తవం:** వేంపల్లి మండలం, పాములూరు గ్రామానికి చెందిన మాజీ విఆర్ఓ కోడూరు చిన్న నాగ సుబ్బారెడ్డి ధర్మపత్ని కోడూరు ఈశ్వరమ్మ సోమవారం గుండెపోటుతో స్వర్గస్తులయ్యారు. రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నరెడ్డి తులసి రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న,వినయ్ ఈశ్వరమ్మ పార్థివదేహానికి శ్రద్ధాంజలి ఘటించారు. ఆవిడ పవిత్ర ఆత్మకు ప్రశాంతిని ప్రసాదించాలని పరమేశ్వరుని ప్రార్థించారు. చిన్ననాగ సుబ్బారెడ్డిని, ఈశ్వరమ్మ కుటుంబ సభ్యులను వారు పరామర్శించారు.
స్వామి వివేకానంద,

## యల్లా ప్రగడసుబ్బారావు జయంతి వేడుకలు



**గుత్తి – సూర్య వాస్తవం:** గుత్తి పట్టణంలోని ఫుట్బాల్ మైదానంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల భవనంలో కోశాధికారి జెన్నేకు ల్లాయిబాబు, వైస్ ప్రెసిడెంట్ షైక్షావలి ఆధ్వర్యంలో ప్రముఖశాస్త్ర వేత్తయల్లా ప్రగడ సుబ్బారావు 131వ జయంతి, స్వామి వివేకానంద 163వ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. యల్లా ప్రగడ సుబ్బారావు, స్వామి వివేకానంద చిత్ర పటాలకు కోశా ధికారి జెన్నేకుల్లాయి బాబు పూల మాల వేసి నివాళులర్పించారు. జాయింట్ సెక్రటరీ దేవదాస్ మాట్లాడు తూ స్వామి వివేకానంద భారత దేశ చరిత్రలోనే వేదాంత, యోగ తత్వ శాస్త్రంలలో సమాజం పై అత్యంత ప్రభావం కలిగించిన ఒక ప్రఖ్యాత హిందూ సన్యాసి. ఈయన పూర్వ నామంన రేంద్రనాథ్ దత్తా. వీరు రామకృష్ణ పరమహంస శిష్యులు. యల్లా ప్రగడ సుబ్బారావు భారత దేశానికి చెందిన వైద్య శాస్త్రజ్ఞులలో చాలా ప్రసిద్ధి చెందిన వారు.లెదర్లీ ప్రయోగశాలలో వైద్య బృందం నాయకులుగా ఫోలిక్ఆమ్లం నిజస్వరూపాన్ని కనుగొ న్నాడు. అందులోని బంగారు వన్నె భస్మం స్ప్రు వ్యాధి, మక్రో సైటిక్ అనీమియా అను రక్త హీనత వల్ల కలిగే వ్యాధి నిర్మూల నకు అసమానమయిన మందుగా నిర్ణయించబడింది. బోధకాలు, టైఫాయిడ్, పాండు రోగం మున్నగు వ్యాధులకు మందులు కనుగొన్నాడు. కో శాధికారి జెన్నే కుల్లాయిబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి జెన్నే కుల్లాయిబాబు,వైస్ ప్రెసిడెంట్ షైక్షా వలి, ఫక్రుద్దీన్, నారాయణరెడ్డి, దేవదాస్, అస్సన్ అహమ్మద్, వెంకటేష్, లక్ష్మీ నారాయణ రెడ్డి, సిద్దయ్య, మద్దులేటి, లక్ష్మీ, వాసంతి మొదలగు వారు పాల్గొన్నారు.

## సనాతన ధర్మాన్ని ప్రపంచానికి చాటిన మహనీయుడు స్వామి వివేకానంద

### - జాతీయ యువజన దినోత్సవ శుభాకాంక్షలు



**వేముల – సూర్య వాస్తవం:** సనాతన ధర్మం గొప్పదనాన్ని ప్రపంచానికి చాటిన మహనీయుడు, యువతకు ఆదర్శప్రాయుడు స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ఘన వేముల మండల టిడిపి నాయకులు పార్థసారథ రెడ్డి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామి వివేకానంద, తన ప్రసంగాలతో నవతరానికి దిశానిర్దేశం చేశారు. ఆధునిక భారత నిర్మాణం కోసం పరితపించారు. లక్ష్యసాధనలో ఎన్ని ఆటంకాలు ఎదురైనా గమ్యం చేరే వరకు విశ్రమించవద్దని పిలుపునిచ్చారు. వివేకానంద స్ఫూర్తితో వికసిత్ భారత్ నిర్మాణానికి కృషిచేద్దాం. ఆధ్యాత్మిక వేత్త స్వామి వివేకానంద జయంతి సందర్భంగా అందరికీ జాతీయ యువజన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

# స్వామి వివేకానంద కారణజన్ముడు, యుగపురుషుడు

**- యువతకు స్ఫూర్తి ప్రదాత**
**- కూటమి ప్రభుత్వం యువతకు నిరుద్యోగ భృతి అమలు చేయాలి**



**వేంపల్లె – సూర్య వాస్తవం:** స్వర్గీయ స్వామి వివేకానంద కారణజన్ముడు, యుగపురుషుడు, యువతకు స్ఫూర్తి ప్రదాత అని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నరెడ్డి తులసి రెడ్డి కొనియాడారు. సోమవారం వేంపల్లిలో స్వామి వివేకానంద 164వ జయంతిని, జాతీయ యువజన దినోత్సవాన్ని కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ స్వామి వివేకానంద ప్రఖ్యాత భారతీయ ఆధ్యాత్మిక నాయకుడని, రామకృష్ణ పరమహంస ప్రియ శిష్యుడని, రామకృష్ణ మఠం వ్యవస్థాపకుడు అని,గొప్ప సంఘసంస్కర్త,దేశభక్తుడు అని కీర్తించారు. భారతదేశాన్ని ప్రేమించి, నిద్రాణమై ఉన్న భారతీయ సమాజాన్ని జాగృతం చేసి,భారతీయ సంస్కృతి సాంప్రదాయాల విశిష్టతను అమెరికా,ఇంగ్లాండ్ తదితర పాశ్చాత్య దేశాలలో చాటిచెప్పిన భారతమాత ముద్దుబిడ్డ స్వామి వివేకానంద. మహాత్మా గాంధీ సుభాష్ చంద్రబోస్ లాంటి ఎందరో మహనీయులు వివేకానందుని సూక్తులతో స్ఫూర్తిని పొందారు. లేవండి!మేల్కొనండి!గమ్యం చేరే వరకు విశ్రమించకండి!ఇలాంటి సూక్తుల ద్వారా స్వామి వివేకానంద భారతదేశ యువతకే కాక ప్రపంచ యువతకి స్ఫూర్తి ప్రధాత అయ్యారు. దేశానికి యువతే పునాది. భారతదేశ భవిష్యత్తును యువత బాధ్యతగా తీసుకోవాలి అని వివేకానంద అన్నారు. స్వామి వివేకానంద స్ఫూర్తితో జాతి నిర్మాణంలో ఎక్కువ మంది యువతను భాగస్వాములను చేయాలన్న ఉద్దేశంతో కాంగ్రెస్ అగ్ర నాయకులు,మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ ఓటు హక్కు వయోపరిమితిని 21 సంవత్సరాల నుండి 18 సంవత్సరాలకు తగ్గించారు. ఏ సమాజ భవిష్యత్తు అయిన ఆ సమాజంలోని యువతపై ఆధారపడి ఉంటుంది. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం 20 లక్షల ఉద్యోగాలు యువతకు కల్పిస్తామని,నెలకు 3000 రూపాయలు చొప్పున నిరుద్యోగ భృతి అమలు చేస్తామని హామీ ఇచ్చి 18 నెలలు దాటిన ఇంతవరకు అమలు చేయకపోవడం దురదృష్టకరమని తులసి రెడ్డి ఆవేదన వెలిబుచ్చారు. ఫిబ్రవరి ఒకటో తేదీ నుంచి అయినా నిరుద్యోగ భృతిని అమలు చేయాలని తులసి రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పులివెందుల అసెంబ్లీ ఇంచార్జ్ ధ్రువ కుమార్ రెడ్డి, తులసి రెడ్డి సతీమణి అలివేలమ్మ, వేంపల్లి మండల శాఖ అధ్యక్షులు రామకృష్ణ,సీనియర్ కాంగ్రెస్ నాయకులు అమర్నాథ్ రెడ్డి,ఉత్తన్న,తోపి రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి,బండారు వెంకటేశు, నామా వినయ్ తదితరులు పాల్గొన్నారు.

**ప్రియాంక గాంధీకి పుట్టినరోజు శుభాకాంక్షలు**

భారత జాతీయ కాంగ్రెస్ అగ్ర నాయకురాలు, ఏఐసిసి ప్రధాన కార్యదర్శి, కేరళ రాష్ట్రంలోని వయనాడ్ లోక్ సభ సభ్యురాలు అయిన ప్రియాంక గాంధీ పుట్టినరోజు సందర్భంగా తులసి రెడ్డి, ఇతర కాంగ్రెస్ నాయకులు ప్రియాంక గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఆవిడ మరెన్నో ఉన్నత పదవులు అధిష్టించాలని,ఆవిడ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కావాలని వారు ఆకాంక్షించారు.

**కొణిజేటి శివ లక్ష్మమ్మకు శ్రద్ధాంజలి**

ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి,స్వర్గీయ కొణిజేటి రోశయ్య గారి సతీమణి శ్రీమతి శివ లక్ష్మమ్మ వార్ధక్యంతో, అనారోగ్యంతో 85 సంవత్సరాల వయసులో ఈరోజు హైదరాబాదులో స్వర్గస్తులయ్యారు. తులసి రెడ్డి,ఇతర కాంగ్రెస్ నాయకులు విచారం వ్యక్తం చేశారు. ఆవిడ పవిత్ర ఆత్మకు ప్రశాంతిని ప్రసాదించాలని పరమేశ్వరుని ప్రార్థించారు. రోశయ్య గారి కుమారుడు శివ సుబ్రహ్మణ్యంతో తులసిరెడ్డి ఫోన్లో మాట్లాడి సంతాపం ప్రకటించారు.

## రైతుల సంక్షేమమే టీడీపీ ధ్యేయం

### - వై.నాగేశ్వరావు యాదవ్ డీసీఎంఎస్ చైర్మన్
### జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు






**ప్యాపిలి –సూర్య వాస్తవం :** డోన్ నియోజకవర్గం ప్యాపిలి మండలంలో ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాశ్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం ఎన్.రంగాపురం, మాధవరం గ్రామాలలో గోకుల షెడ్లు మరియు సిసి రోడ్లను ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ వై నాగేశ్వరరావు యాదవ్ ఎండిఓ పంచాయతీరాజ్ అధికారులు ఎన్నారై మరియు పశుసంవర్ధక శాఖ అధికారులు గ్రామ టిడిపి నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ:- ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం పాడి రైతులకు పాడి పశువులు గొర్రెలు మేకలు, కోళ్లకు ఎండ వాన తగలకుండా సురక్షితమైన వసతి కల్పించి గోకుల షెడ్ల పథకం ప్రారంభించింది ఈ పథకం ద్వారా రైతులకు కేవలం 10శాతం చెల్లిస్తే చాలు మిగతా 90శాతం ప్రభుత్వమే చెల్లిస్తుంది. ఈ పథకం ద్వారా పశువులకు సురక్షితమైన వసతి కల్పించి రైతులకు ఆదాయ వనరులు ఆర్థిక అభివృద్ధి పెంచడమే ఈ పథకం యొక్క ధ్యేయం. అలాగే ప్రతి గ్రామంలో ప్రభుత్వం ద్వారా సిసి రోడ్లను వేయించి గ్రామ అభివృద్ధికి పాటుపడుతున్న మన ప్రధానమంత్రి నరేంద్ర మోడి గారికి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి, లోకేష్ బాబుకి, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణకి కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఘనంగా ప్రియాంక గాంధీ పుట్టినరోజు వేడుకలు

**పులివెందుల – సూర్య వాస్తవం :** పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ మూలంరెడ్డి ధ్రువకుమార్ రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం పులివెందల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పులివెందుల పట్టణంలోని అధ్యాక్షులు బోనాల ఖాదర్ మహిళ అధ్యక్షురాలు విజయ అధ్వర్యంలో పులివెందుల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ప్రియాంక గాంధీ పుట్టినరోజు సందర్భంగా కాంగ్రెస్ నాయకులు . కేక్ కట్ చేసి ఆమెకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రముఖులు మాట్లాడుతూ భారత జాతీయ కాంగ్రెస్ అగ్ర నాయకురాలు, ఏఐసిసి ప్రధాన కార్యదర్శి,కేరళ రాష్ట్రంలోని వయనాడ్ లోక్ సభ సభ్యురాలు అయిన ప్రియాంక గాంధీ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ, మరెన్నో ఉన్నత పదవులు అధిష్టించాలని,ఆవిడ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కావాలని వారుఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు చంద్రబాబు, ముస్లిం మైనార్టీ రాయపాటి రాజా, శివ శంకర్, డివి నాగరాజు, బాషా, షఫీ, డివి విజయేంద్ర, డివి విఘ్నేష్, బాషా, దస్తగిరి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## సౌత్ ఏషియన్ గోల్ షాట్ బాల్ ఛాంపియన్‌షిప్

### - భారత జట్టు ప్రథమ స్థానంలో బంగారు పతకం
### - క్రీడాకారులను అభినందించిన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి




**వేంపల్లె – సూర్య వాస్తవం:** పట్టణంలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో నేపాల్ వేదికగా గత డిసెంబర్ నెలలో నిర్వహించిన సౌత్ ఏషియన్ గోల్ షాట్ బాల్ ఛాంపియన్‌షిప్లో భారత జట్టు ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పతకం గెలుచుకుని దేశానికి గర్వకారణంగా నిలిచింది. ఈ విజేతలైన భారత జట్టులో కడప జిల్లాకు చెందిన రాచవీటి తేజేంద్ర, తిరుపతి జిల్లాకు చెందిన రెడ్డిచర్ల దేవి ప్రియ పాల్గొని అద్భుత ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తన రాయచోటిలోని పార్టీ ఆఫీసులో సోమవారం క్రీడాకారులను, ఇండియా జనరల్ సెక్రటరీ రాజేంద్ర ప్రసాద్ , ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి మనోహరెడ్డి,తిరుపతి జిల్లా కార్యదర్శి మురళి,రాయచోటి ప్రభుత్వ డిగ్రీ కళాశాల జబీబుల్లా మొదలగు అసోసియేషన్ వారిని ఆత్మీయంగా ఆహ్వానించి సన్మానించారు..క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ, దాదాపు ఏడు శ్రీలంక, థయిలాండ్, మల్దిస్, పాకిస్తాన్, బంగ్లాదేశ్, నేపాల్ దేశాల జట్లతో పోటీపడి విజయం సాధించడం అత్యంత గర్వకారణమని, ఈ విజయంతో భారతదేశానికి అంతర్జాతీయ స్థాయిలో మంచి గుర్తింపు వచ్చిందని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని క్రీడాకారులకు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు.

## స్వామి వివేకానంద బోధనలు నేటికీ మార్గదర్శకం

### - ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి



**పులివెందుల – సూర్య వాస్తవం:** వివేకానంద జయంతి రోజున నిర్వహించుకునే జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి యువతకు శుభాకాంక్షలు తెలియజేశారు. స్వామి వివేకానంద ఆదర్శాలను అలవర్చుకుని, సామాజిక బాధ్యతతో ముందుకు సాగుతూ ఉత్తమ సమాజ నిర్మాణానికి యువత కృషి చేయాలని పిలుపునిచ్చారు. యువతలో ఆత్మవిశ్వాసం, ధైర్యం, సేవాభావం పెంపొందించడంలో స్వామి వివేకానంద బోధనలు నేటికీ మార్గదర్శకంగా నిలుస్తున్నా యని శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి అన్నారు. దేశ భవిష్యత్తును నిర్మించే యువతకు ఆయన ఆలోచనలు నిరంతర ప్రేరణగా ఉంటాయని పేర్కొంటూ, స్వామి వివేకానంద జీవితం, వారి సందేశాలు నేటి సమాజానికి అత్యంత అవసరమని తెలిపారు. స్వామి వివేకానంద ఉన్నత ఆలోచనలను కేవలం స్మరించడమే కాకుండా, వాటిని మన దైనందిన జీవితాల్లో ఆచరణలో పెట్టినప్పుడే వారికి మనం అర్పించే నిజమైన నివాళి అవుతుందని శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి తెలిపారు.

## కంది కొనుగోలు కేంద్రాలను

# రైతులు సద్వినియోగం చేసుకోవాలి

- 25 వేల మెట్లు టన్నులు సేకరించి, 61 కోట్లు రైతులు ఖాతాలో జమ చేసాం...
- రాయదుర్గం మార్కెట్ యార్డులో కంది కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కాలవ





**రాయదుర్గం - సూర్య వాస్తవం :** ప్రభుత్వం ఏర్పాటు చేసిన కంది కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం పరుచుకోవాలని రైతు సోదరు లందరికీ ఎమ్మెల్యే శ్రీనివాసులు సూచించారు. రాయదుర్గం మార్కెట్ యార్డ్ లో సోమవారం ఆయన కంది సేకరణ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో మూడు ప్రాంతాల్లో కంది కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వం కనీస మద్దతు ధరను రూ.8వేలు నిర్ణయించగా, బహిరంగ మార్కెట్లో క్వింటాలుకు రూ.6వేల నుంచి 6500 మాత్రమే ఉంటుందన్నారు. బహిరంగ మార్కెట్ లో కంటే ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులకు ఆదనపు లబ్ధి చేకూరుతుందన్నారు. తెలియని దళారులకు లేకపోతే ప్రైవేట్ వ్యాపారులకు అమ్మి మోసపోకుండా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అంతేకాకుండా రైతు చెల్లించే డబ్బులు సురక్షితంగా, రక్షణగా ఉంటాయని వివరించారు. ప్రస్తుత సీజన్లో నియోజకవర్గంలో 16,319 హెక్టార్ల విస్తీర్ణంలో కంది సాగు చేయగా, 16.891 టన్నుల దిగుబడి వచ్చి ఉంటుందని వ్యవసాయ శాఖ అంచనా వేసిందన్నారు. గత సంవత్సరం రూ.22 కోట్లు కంది సేకరణ ద్వారా రైతులకు పంపిణీ చేశామన్నారు. ఈ సంవత్సరం రైతుల నుంచి భారీ ఎత్తున కందులు కొనుగోలు చేయటం జరుగుతుందన్నారు. రైతులను ఆదుకోవాలనే ఉద్దేశంతో చంద్రబాబు నాయక త్వంలోని కూటమి ప్రభుత్వం వరి ధాన్యంతో పాటు మొక్కజొన్న, కందుల కొనుగోల కేంద్రాలను ఏర్పాటు చేయించడం జరిగిందన్నారు. ఈ ఏడాది గతంలో కన్నా ముందుగానే 20 పైగా ధాన్యం సేకరణ కేంద్రాలను రాయదుర్గం నియోజకవర్గంలో ఏర్పాటు చేయించి ఇప్పటి దాకా 25 వేల మెట్రిక్ టన్నులు సేకరించినట్లు తెలిపారు. రూ.61 కోట్లు రైతుల ఖాతాలకు జమా చేయించామన్నారు. రైతులకు వారం నుంచి పది రోజులోగా డబ్బు చెల్లించడానికి మార్క్ఫెడ్ అధికారులు ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే కాలవ వివరించారు.

# మా భూములను అక్రమార్కుల నుండి కాపాడండి



**లక్కిరెడ్డిపల్లి - సూర్య వాస్తవం:** మా భూములు కొంతమంది అక్రమార్కులు మాకు తెలియకుండా ఆన్లైన్ చేసుకున్నారని, మా భూములు అక్రమార్కుల నుండి రక్షించాలని బాధితులు కొండూరు వెంకటరామరాజు, కొండూరు రఘునాథరాజు, కొండూరు సుబ్బరాజు, వెంకట్రామ రాజు, నాగరాజు, యన్నపడ్డ వెంకటసుబ్బన్న, ఉమాపతి రెడ్డి, మహబూబ్ భాష, ఖాసిం భాషా, షేక్ జబ్బార్, సాహెబ్, షేక్ దర్బార్ భాష, షేక్ తాజ్ భాషా, సోమవారం తాసిల్దార్ క్రాంతి కుమార్ మరియు ఎస్.ఐ. శోభ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లక్కిరెడ్డిపల్లి గ్రామ పరిధిలోని గద్దగుండ్ల రాచపల్లి పొలంలో సర్వే నెంబర్ 625 లో 7-18 ఎకరాలు, సర్వేనెంబర్ 626లో 6-24 ఎకరాలు, సర్వే నెంబర్ 614లో 19- 68 ఎకరాలలో గద్దగుండ్ల రాచపల్లకి చెందిన కొంతమంది వ్యక్తులు మా భూములు అక్రమంగా ఆన్లైన్ చేసుకున్నారని, అలాగే తహసిల్దార్ కార్యాలయంలో తండ్రి కంటే కుమారునికి ముందుగానే 317 బోగస్ ఖాతా సృష్టించారని తహసీల్దార్ క్రాంతి కుమార్ కు వివరించారు. వారి నుంచి మా భూములు రక్షించాలని వారు కోరారు. పూర్వకాలంలో స్థిరాస్తులు వారసత్వ భూములను విక్రయించినప్పుడు కొన్నామని అంతేగాకుండా వారసత్వ భూములు మరి కొంతమందికి ఇచ్చారని ఈ భూములు తమయే అంటూ అక్రమంగా వీలునామా అనే దొంగ అగ్రిమెంట్ సృష్టించి బోగస్ రిజిస్ట్రేషన్ చేయించుకొని ఆన్లైన్లో చేసుకున్నారన్నారు. పూర్తిస్థాయిలో రికార్డులను తనకీ చేసి, గ్రామస్థులను పూర్తి స్థాయిలో విచారించి సర్వే చేసి మాకు న్యాయం చేయాలని బాధితులు కోరారు. ఈ సందర్భంగా తాసిల్దార్ పూర్తి స్థాయిలో రికార్డులను తనకీ చేసి అర్జీలో కనబరిచిన సర్వే నంబర్లకు ఎండాస్ చేసి ఇస్తామని బాధితులకు హామీ ఇచ్చారు.

# పేకాట, కోడిపందాలపై డ్రోన్ కెమెరాల నిఘా

## - పోలీసుల ఆధ్వర్యంలో జల్లెడ పడుతున్న పోలీసులు



**మైదుకూరు- సూర్య వాస్తవం:** సంక్రాంతి పండుగ సందర్భంగా పేకాట, కోడి పందాలు తదితర అసాంఘిక కార్యకలాపాలు, నిర్వహించే, పాల్గొనే వారిపై పోలీస్ అధికారులు సిబ్బంది ద్వారా స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తూ మరియు డ్రోన్ కెమెరాల ద్వారా సాంకేతిక పరిజ్ఞానం వినియోగిస్తున్నారు. జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు మైదుకూరు డి.ఎస్.పి జి.రాజేంద్ర ప్రసాద్ పర్యవేక్షణలో మైదుకూరు అర్బన్ సి.ఐ.కె.రమణా రెడ్డి ఆధ్వర్యంలో మైదుకూరు అర్బన్ పోలీస్ స్టేషన్ పరిధిలో పేకాట, కోడి పందాలు అసాంఘిక కార్య కలాపాలు జరిగే అనుమానిత ప్రాంతాల్లో పోలీస్ అధికారులు, సిబ్బంది దాడులు నిర్వహిస్తున్నారు. అత్యాధునిక డ్రోన్ కెమెరాలతో పాటు పోలీస్ సిబ్బంది రంగంలోకి దిగి జల్లెడ పడుతూ దాడులు చేయిస్తూ నిందితులను గుర్తించే కార్యక్రమం చేపట్టారు. అనుమానిత ప్రాంతాల నుండి పారిపోయిన నిందితులను డ్రోన్ కెమెరాల ద్వారా గుర్తించి వారిని పట్టుకుని కౌన్సిలింగ్ మరియు వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నారు. సోమవారం జీవి సత్రం, పెద్దసెట్టిపల్లి, ప్రొద్దుటూరు రోడ్డు, జగనన్న కాలనీ, కొత్త బైపాస్, తదితర ప్రాంతాల్లో డ్రోన్ కెమెరాలతో నిఘా ఉంచడం ద్వారా అనుమానితులను గుర్తించే చర్యలు చేపట్టారు. జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాలతో పట్టణంలో మరియు గ్రామాలలో అనుమానిత ప్రాంతాలను పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జల్లెడ పట్టడం జరుగుతుందని మైదుకూరు డీఎస్పీ జి.రాజేంద్ర ప్రసాద్ తెలిపారు.

## సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి



**లక్కిరెడ్డిపల్లి - సూర్య వాస్తవం:** సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ జయరామయ్య పేర్కొన్నారు. సోమవారం స్థానిక సిహెచ్సి ఆసుపత్రిలో ఆరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల హెల్త్ అసిస్టెంట్లతో సీజనల్ వ్యాధుల నియంత్రణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పురుష ఆరోగ్య కార్యకర్తలు ప్రతిరోజు తమకు కేటాయించిన గ్రామాలను సందర్శించి లార్వా జ్వరాలు సర్వేలను నిర్దేశించి ఫార్మేట్ ప్రకారం నిర్వహించాలన్నారు. జ్వరం వచ్చిన వెంటనే రక్త నమూనాలను సేకరించి రోగి పరిస్థితిని గమనించాలన్నారు. తాగునీరు వల్ల జ్వరాలు వస్తే ఆ నీరును శాంపిల్ సేకరించి ల్యాబ్కు పంపించాలన్నారు. ఎక్కడైనా పైపులు లీకేజీలు అయితే గుర్తించి పంచాయతీ కార్యదర్శులకు తెలియ జేయాలన్నారు.అంతే కాకుండా గ్రామాలలో అపరిశుభ్రత పారిశుధ్య వాతావరణం అనుగుణంగా డ్రైనేజ్ బ్లాక్ కావడం ఊరు సమీ పంలో దిబ్బలు ట్యాంకర్లు క్లీనింగ్ వంటి పనులు పంచాయతీ సెక్రెటరీ ద్వారా శుభ్రం చేయించాలన్నారు. మలేరియా వల్ల డెంగు వంటి వ్యాధులు ప్రభులే అవకాశాలు ఉన్నాయని ముందుగానే జాగ్రత్తలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్లు పాల్గొన్నారు

## గండికోట ఉత్సవాలలో పేర్ల పార్థసారథి రెడ్డి



**వేముల- సూర్య వాస్తవం :** అత్యంత వైభవంగా నిర్వహిస్తున్న గండికోట ఉత్సవాలకు హాజరైన టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పేర్ల పార్థసారథి రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా కూటమి ప్రభుత్వం అత్యంత వైభవంగా నిర్వహిస్తున్న ఉత్సవాలను టీడీపీ జిల్లా అధ్యక్షుడు భూపేష్ రెడ్డి ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డితో కలిసి తిలకించిన పార్థసారథి రెడ్డిలు ఉత్సవాల ఏర్పాట్లు పట్ల టిడిపి శ్రేణులు పార్థసారథి రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం పలు టిడిపి శ్రేణులతో పలు విషయాలు ముచ్చటిస్తూ గండికోట ఉత్సవాలలో ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సర్వే ప్రత్యేక యాప్ ద్వారా నిరాశ్రయుల వ్యక్తిగత వివరాల సేకరణ



**గుత్తి - సూర్య వాస్తవం :** గుత్తి పట్టణంలో కేంద్ర రాష్ట్ర ప్రభు త్వాల ఆదేశాల మేరకు మున్సిపల్ కమీషనర్ బి.జబ్బార్ మియా సూచ నల మేరకు గుత్తి మున్సిపాలిటీ పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ మెప్మా ద్వారా నిరాశ్రయులను గుర్తించి సర్వే ద్వారా ప్రత్యేక యాప్ యందుపొందు పరచేందుకు ప్రత్యేక డ్రైవ్ను నిర్వహించారు. నిరాశ్రయులను గుర్తించేం దుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడమైంది. నిరాశ్రయుల వ్యక్తిగత వివరాలను సేకరించి పట్టణముయం దు నిర్వహిస్తున్న నిరాశ్రయుల గృహా లకు తరలించి ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను అందజేయుటకు కమీషనర్ బి.జబ్బార్ మియా సూచనల మేరకు మెప్మా సిబ్బంది వారు సర్వే చేపట్టినారు. మెప్మా అధికారులు టి.యం.సిలు శ్రీనివాసరెడ్డి, చంద్ర శేఖర్ తెలిపారు.

## 17న గోవింద స్వాములు ఆధ్వర్యంలో తిరుమలకు పాదయాత్ర



**పొద్దుటూరు - సూర్య వాస్తవం:** పట్టణంలోని గోవింద భక్త బృందం ఆధ్వర్యంలో జనవరి 17వ తేదీన ప్రొద్దుటూరు నుండి తిరు మలకు పాదయాత్ర వెళుతున్నారు. ఈ సందర్భంగా గోవింద స్వామి బైసాని సత్యనారాయణ మాట్లాడుతూ ఈ నెల అనగా జనవరి 17వ తేదీ శనివారం నాడు ఉదయం 11గంటలకు పొద్దుటూరు పట్టణంలో పెన్నానది తీరంలో వెలసిన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం (బలిజ కళ్యాణ మండపం) వద్ద నుండి తిరుమలకు పాదయాత్ర వెళుతున్నాము. 25వ తేదీన తిరుమలలో రథసప్తమి సందర్భంగా ఈ పాదయాత్ర వెళుతున్నట్టు తెలిపారు. ఈ పాదయాత్రకు రాదలచిన వెంకటేశ్వర స్వామి భక్తులకు అన్ని వసతులు కల్పిస్తామని తెలిపారు. పాదయాత్రకు రావలసిన వారు సంప్రదించవలసిన సెల్ నెంబర్ 9989468550ఈ కార్యక్రమంలో మారధారిన చేసిన గోవింద భక్తులు పాల్గొన్నారు.

## మానవతా నిరుపేదలకు చేయూత



**లక్కిరెడ్డిపల్లి - సూర్య వాస్తవం:** మానవత స్వచ్ఛంద సేవా సంస్థ నిరుపేదలకు చేయూతగా నిలుస్తోందని మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు, మాజీ ఎంపీపీ ఉమాపతి రెడ్డి పేర్కొన్నారు. సోమవారం స్థానిక నలంద హైస్కూలులో దండు ఆంజనేయులు కుమార్తె సునీత నర్సింగ్ చదువుతుంది. ఈ సందర్భంగా పదివేల రూపాయలు ఆర్థిక సాయాన్ని మానవతా సభ్యులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా పదవ తరగతి విద్యార్థులకు ఇంటర్మీడియట్ విద్యార్థులకు 25000 చొప్పున అందిస్తున్నామని ఆయన అన్నారు.అంతే కాకుండా శాంతి రథం బాడీ ఫ్రీజర్ మరెన్నో సహకారాలు కల్పిస్తున్నన్నారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మానవత సేవా సంస్థ సెక్రెటరీ వీరనాగిరెడ్డి కన్వీనర్ శివయ్య ఉపాధ్యక్షుడు పకీరయ్య జాయింట్ సెక్రటరీ ఓబులేసు ధనుంజయ పశువులేటి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## పేకాటరాయుళ్ల అరెస్ట్

**గాండ్లపెంట - సూర్య వాస్తవం:** గాండ్లపెంట మండల పరిధిలోని చామాలగొంది గ్రామ పరిసరాల్లోని అటవీ ప్రాంతంలో జూదం ఆడుతున్న జూదరులను పోలీసులు దాడి చేసి అరెస్ట్ చేశారు. ఎస్ఐ సుమతి మాట్లాడుతూ వీరి నుండి రూ.2,050 స్వాధీనం చేసుకున్నట్టు ఆ ముగ్గురుపై కేసు నమోదు చేసి వారిని కోర్టుకి హాజరు పరుస్తామని, అదేవిదంగా మండలంలోని సమస్యాత్మక గ్రామాలలో తనిఖీలు ముమ్మరం చేస్తామని తెలియచేశారు.

## పండగ రోజు పిల్లలు విద్యుత్తు లైన్లకు దూరంగా ఉండాలి

**లక్కిరెడ్డిపల్లి - సూర్య వాస్తవం:** పండగ రోజు చిన్నపిల్లలు గాలిపటాలు ఎగరవేస్తూ విద్యుత్తు తీగలకు దూరంగా ఉండాలని విద్యుత్ శాఖ ఏఈ హరినాథ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోహ పూత దారాలు వాడొద్దని ప్లాస్టిక్ నైలాన్ లేదా లోహ పూత ఉన్న మంజ దారాలు విద్యుత్తును అత్యంత సులభంగా ప్రసరింప చేస్తాయని ఇలాంటి దారాలు పొరపాటున కూడా వాడకూడదన్నారు. గాలిపటాలు తీగలలో చిక్కుకుంటే వాటికోసం వెళ్లకూడదన్నారు. ఎట్టి పరిస్థితిలోనూ కరెంటు ఉన్నచోట గాలిపటాలు ఎగరవేయారాదని ఒకవేళ ఏదైనా ప్రమాదాలు జరిగితే విద్యుత్ శాఖ టోల్ ఫ్రీ నెంబర్ 1912కు కాల్ చేయాలన్నారు.

# ఇంటర్ పరీక్షలను సజావుగా నిర్వహించండి

## - డీఆర్ఓ మలోలా



**అనంతపురం కలెక్టరేట్ – సూర్య వాస్తవం :** జనవరి 21 నుండి జిల్లా వ్యాప్తంగా ప్రారంభమవుతున్న ఇంటర్మీ డియట్ పరీక్షలను సజావుగా నిర్వహించే విధంగా సంబంధిత శాఖ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకొని ఇంటర్ పరీక్షలను విజయవంతం చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి మలోల ఆదేశించారు. సోమవారం రెవెన్యూ భవన్ సమావేశ మందిరంలో ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణపై వివిధ శాఖ అధికారులతో డీఆర్ఓ సమన్వయ సమావేశం నిర్వహించి పలు సూచనలు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇంటర్ పరీక్షల నిర్వహణ ప్రక్రియ విజయంతో మొదటకు ఆయాశాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని పరీక్షల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్ల కొరకు ముందస్తు చర్యలు తీసుకొని పూర్తి చేయాలన్నారు. జనవరి 21వ తేదీన ఎథిక్స్ మరియు హ్యూమన్ వాల్యూస్ 23న ఎన్విరాన్మెంట్ ఎడ్యుకేషన్ పరీక్షలు ఉదయం 10 నుండి మధ్యాహ్నం 1 గంట వరకు ఉంటాయని తెలిపారు. 20 పరీక్ష కేంద్రాలలో ఒకేషనల్ ప్రాక్టికల్ పరీక్షలు జనవరి 27 నుండి ఫిబ్రవరి 10వ తేదీ వరకు 15 రోజులు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు మరియు మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఆదివారాలలో కూడా ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించ బడుతున్నట్లు డిఆర్ఓ పేర్కొన్నారు. అలాగే 83 పరీక్ష కేంద్రాలలో జనరల్ ప్రాక్టికల్ పరీక్షలు ఫిబ్రవరి 1 నుండి 10వ తేదీ వరకు పది రోజులు ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు మరియు మధ్యాహ్నం రెండు గంటల నుండి 5 గంటల వరకు ఆదివారాలలో కూడా ప్రాక్టికల్ పరీక్షలు జరుగుతాయని జిల్లావ్యాప్తంగా 9900 మంది విద్యార్థులు ప్రాక్టికల్స్ పరీక్షలకు హాజరవుతున్నట్లు తెలిపారు. అలాగే 64 థియరీ పరీక్షలు కేంద్రాలలో 48 146 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతు న్నారని ఈ తీరి పరీక్షలు ఫిబ్రవరి 23 నుండి మార్చి 24 వరకు ఉదయం తొమ్మిది గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు జరుగుతాయని 64 పరీక్ష కేంద్రాలలో అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేయవలసిందిగా డిఆర్ఓ సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. విద్యార్థుల పరీక్ష కేంద్రాన్ని అరగంట ముందే చేరు కోవాల్సి ఉంటుందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆధ్వర్యంలో ఆయా కేంద్రాలలో ప్రథమ చికిత్స వివరాలు ఏర్పాటు చేయాలని అదేవిధంగా సమయానికి పరీక్ష కేంద్రాలకు విద్యార్థులు చేరుకునే విధంగా ఏపీఎస్ఆర్టీసీ యాజమాన్యం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అలాగే ఆయా పరీక్ష కేంద్రాలలో త్రాగునీరు తగినంత గాలి నిరంతర విద్యుత్ సరఫరా ఇతర మౌలిక సదుపాయాలు తదితర వంటివి సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. కార్మిక శాఖ ద్వారా పరీక్ష జరిగే రోజులలో జిరాక్స్ సెంటర్ లను మూసివేసే విధంగా ఉప కమీషనర్ కార్మిక శాఖ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.జనవరి 27 నుండి ఫిబ్రవరి 10 వరకు ఉదయం ఎనిమిది గంటల నుంచి సాయంత్రం 7 గంటల వరకు ఆయా పరీక్ష కేంద్రాలలో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని డిఆర్ఓ ఆదేశించారు. ప్రాక్టికల్ పరీక్షలు మరియు థియరీ పరీక్షలను సీసీ కెమెరాల పర్యవేక్షణలో నిర్వహించాలని పరీక్షలు సజావుగా నిర్వహించుటకు పోలీసు రెవెన్యూ ఇంటర్ విద్యా, పోస్టల్ కార్మిక, ఐ అండ్ పిఆర్ తదితర శాఖల అధికారులు సమన్వయ సహకారాలతో పరీక్షల నిర్వహణ పకడ్బందీగా సజావుగా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ప్రాంతీయ పర్య వేక్షణాధికారి వెంకటరమణ నాయక్, వృత్తి విద్యాశాఖ అధికారి గురువయ్య పరీక్షల నిర్వహణ కమిటీ సభ్యులు నాగరత్నమ్మ, కృష్ణమూర్తి వెంకట స్వామి వైద్య ఆరోగ్య కార్మిక పోలీసు శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# 714 ఎకరాలు పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి

- తక్షణమే రైతులను ఆదుకోవాలి
- రైతులకు నష్టపరిహారం చెల్లించాలి
- ఫ్యాక్టరీ కాలుష్యం దుమ్ముదూలి వల్ల రైతులకు నష్టం?..
- సీపీఐ తాలూకా కార్యదర్శి నాగార్జున






**రాయదుర్గం – సూర్య వాస్తవం :** రాయదుర్గం మండలంలోని ఉడే గోళము, ఆయితేపల్లి, బిసి కాలనీ బీసీ కాలనీ, రాయంపల్లి రైతన్నల విషయమై సిపిఐ ఏపీ రైతు సంఘం నాయకులు ఎమ్మార్వోకి విన్నవిం చుకున్నారు. సిద్దేశ్వర ఐరన్ ఫ్యాక్టరీ వల్ల వచ్చు దుమ్ము ధూళి కాలుష్యం వల్ల ఆ గ్రామ రైతుల పంట పొలాలు 714 ఎకరాల పంటలు పూర్తిగా దెబ్బతిని పంటలు చేతికి రాని పరిస్థితి. ముఖ్యంగా అక్కడ దానిమ్మ, బొప్పాయి, తమలపాకు, అరటి, వేరుశనగ మొక్కజొన్న లాంటి పంటలు పెట్టుకుని ఆ పంటలు ఆధారంతో జీవనం సాగించే పరిస్థితి మరి. పంటలు చేతికి వచ్చే సమయానికి దుమ్ము దూళి వల్ల నష్టపోయి వేసిన పంట సరిగా అందక రైతులు నష్టపోతున్నారు. అంతేకాకుండా ఆ కాలుష్యం వల్ల చర్మవ్యాధులు. ఆస్మా అనేక రకాలుగా ప్రజలకు కూడా ఇబ్బందిగా ఉంది. కావున ఈ ఫ్యాక్టరీ నిబంధనల ప్రకారం ఈఎస్పీ, బ్యాకఫిల్టర్ రన్ చేయాలి. సీసీ రోడ్లు కూడా లేవు కనీసం రైతులు విషయంపై చర్చించడానికి వెళితే మీ దిక్కునట్టు చెప్పుకోండి అని మేనేజ్మెంట్ చెబుతుంది మరి రైతు కూడా ఎవరికి చెప్పాలి ఈ విషయంపై ఏమాత్రం ఇప్పటివరకు స్పందన లేదు పరిశ్రమయాజమాన్యం నుండి లేదు రైతులకు ఏం చేయాలో తెలియదు. ఫ్యాక్టరీకి ఏపీ రైతు సంఘం గాని.సిపిఐ పార్టీ గాని అక్కడి రైతులు గాని వ్యతిరేకం కాదు.ఎందుకంటే అక్కడ కూడా ఎంతోమంది జీవన ఉపాధిదొరుకుతుంది కావున పరిశ్రమ నిబంధనలు పాటించి ఆ చుట్టూ ఉన్న రైతులకు న్యాయం చేసి అక్కడ రైతులు ఎకరాకు దాదాపు 60 వేల నుండి 70 వేల వరకు పెట్టుబడి పెడతా ఉన్నారు మరి రైతు నష్టపోతుంటే చూస్తున్నారు తప్ప రైతుకుఎటువంటి ఫ్యాక్టరీ నుంచి ఎటువంటి సహాయ సహకారాలు లేవు. కనీసం పొల్యూషన్ అధికారులకు ఈ విషయం ఎన్ని సార్లు చెప్పినప్పటికీ వారు నామకల వాస్తుగా వచ్చి చూసి వెళుతున్నారు తప్ప వీళ్ళకి న్యాయం అయితే చేయలే కావున తమరు వచ్చి పంట పొలాలను పరిశీలించి అక్కడి రైతు స్థితిగతులను చూసి రైతుకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలి రైతన్న ఏమాత్రం నష్టపోతున్నాడో సుమారుగా నాలుగు కిలోమీటర్ల వరకు పొలాలు ఉన్నాయి వారందరూ కూడా నష్టపోయే పరిస్థితి కావున తమరు ఈ విషయాన్ని కలెక్టర్ గారి దృష్టికి తీసుకువెళ్లి రైతులను దృష్టిలో ఉంచుకొని వారికి న్యాయం చేయవలసిందిగా లిఫ్యాక్టరీ కాలుష్యం దుమ్ము దూళి నుండి తమ పంట పొలాలను కాపాడాలని సిపిఐ రైతు సంఘంగా కోరుచున్నాము ఈ కార్యక్రమంలో సిపిఐ తాలూకా కార్యదర్శి నాగార్జున ీూూా రైతు సంఘుంతాలూకా కార్యదర్శి తిప్పేస్వామి. ఉరవకొండ నియోజకవర్గం సాయం కార్యదర్శి సుల్తాన్. ఉరవకొండ సిపిఐ నాయకులు హసీన్ భాష రాయదుర్గం పట్టణ కార్యదర్శి రవీంద్రనాథ్ వ్యవసాయ కార్మిక సంఘం తేజ. రాయదుర్గం మండల కార్యదర్శి దుర్గన్న. జనసేన నాయకులు కేశవ. శీన.రైతులు మోహన్. ఈశ్వర్. కిష్టప్ప గురు సిద్ధ స్వామి. సుజరప్ప. లింగన్న. మధ్యాహ్నప్ప. శరణప్ప సుధీర్. శ్రీకంఠప్ప. శివ రేవన్న గోవింద నాగరాజు ధనుంజయ శివ రుద్ర తదితరులు పాల్గొన్నారు.

# మా భూమిని మా పేరుమీద రికార్డ్స్‌లో ఎక్కించండి

## - ఆర్డీవోకు బాధితుల వినతి



**పులివెందుల– సూర్య వాస్తవం :** లింగాల మండలం లింగాల పొలం సర్వే నెంబరు 436/1 గల భూమిని మా పేరు మీద రికార్డ్స్‌లో ఎక్కించవలసిందిగా పులివెందుల ఆర్డీవోకు బాధితులు వినతిపత్రం అందించారు. వివరాల్లోకి వెళితే లింగాల గ్రామ పరిధిలో మా అమ్మ పేరు మీద ఉన్నటువంటి 9.56 సెంట్లు భూమి గతంలో వెన్నపూస కేశవరెడ్డి, చెన్నారెడ్డి, అశ్వర్థ రెడ్డి, రామిరెడ్డిలతో రిజిస్ట్రేషన్ చేయించుకోవడం జరిగిందని కాలక్రమమైన మా తల్లిదండ్రుల మరణానంతరం వారు అమ్మిన భూమిని తిరిగి వారి పేరుతో ఎక్కించుకుని మార్ట్ గేజ్ రుణాలను పొందు తున్నారన్నారు. సదరు వ్యవహారాలకు సంబంధించి పూర్వపరాలు పరిశీలించి సదరు భూమికి సంబంధించి వన్ బి, అడంగలను వారి పేరు మీద తొలగించి మా పేరు మీద ఎక్కించ వలసిందిగా బాధితులు ముచ్చుమర్రి చెన్నకేశవరెడ్డి ఆర్డీవోకు వినతి పత్రాన్ని అందించారు.

# 78 కోట్లతో మంచినీటి సరఫరా చేపడుతాం

- పట్టణ అభివృద్ధికి శక్తివంచ నియోజకవర్గంలో కృషి చేస్తాం
- సీసీ రోడ్డుకు భూమిపూజ చేసిన ఎమ్మెల్యే కాలవ





**రాయదుర్గం – సూర్య వాస్తవం:** రాయదుర్గం మున్సిపాలిటీకి వివిధ రూపాల్లో రూ.10.15 కోట్ల నిధులను మంజూరు చేయించామని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. రాయదుర్గం పట్టణంలోని ఒకటో వార్డులో సోమవారం ఆయన సీసీ రోడ్డు ఏర్పాటుకు భూమి పూజ చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పట్టణంలో 84పనులు ప్రారంభించి 32 పూర్తి చేయగా,మరో 42 వివిధ దశల్లో ఉన్నాయన్నారు. నేడు ఒకటవ వార్డులో రూ.9.15 లక్షల విలువైన సిమెంట్ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశామన్నారు. రోడ్లు, డ్రైన్లు, మంచినీటి సరఫరా పైప్ లైన్ విస్తరణ, తదితర పనులు చేపట్టామన్నారు. ఇదే కాకుండా అమృత్ పథకం కింద రూ.78 కోట్లతో మంచినీటి సరఫరా కార్యక్రమం చేపట్టబోతున్నట్లు వివరించారు. రాయదుర్గం పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పట్ల పట్టణ వాసుల్లో ఆనందం వ్యక్తం వ్యక్తం అవుతుందన్నారు. పట్టణ ప్రజల అవసరాలు తీర్చడానికి, సౌకర్యాలు మెరుగుపరచడానికి చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తూ అభివృద్ధిని ముందుకు తీసుకెళ్తుతొందన్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కూటమి పార్టీలు మున్సిపల్ పాలక మండలి ఏర్పాటు తో మరిన్ని నిధులను తీసుకొస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

# అనారోగ్య బాధిత కుటుంబాలకు ఊరట సీఎంఆర్ఎఫ్

- ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన ఉమాదేవి





**పులివెందుల– సూర్య వాస్తవం:** పేద ప్రజల ఆరోగ్యానికి అండగా ఎన్డీఏ ప్రభుత్వం నిలుస్తోందని, అనారోగ్య బాధిత కుటుంబాలకు ఊరట ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో దోహదపడుతుందని 23 మందికి రూ.22.82 లక్షల ముఖ్యమంత్రి సహాయం నిధి చెక్కులను ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి సతీమణి ఉమాదేవి చేతులమీదుగా పంపిణీ చేశారు. వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతూ చికిత్స ఖర్చులు భరించలేక ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న పలువురికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఆర్థిక సహాయం అందేలా శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారని భూమిరెడ్డి ఉమాదేవి తెలిపారు. ఈ క్రమంలో 23 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.22, 82,743 విలువ గల చెక్కులను సోమవారం వారి ఇంటి నందు లబ్ధిదారులకు, వారి కుటుంబ సభ్యులకు శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి సతీమణి భూమిరెడ్డి ఉమా దేవి అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పేద ప్రజల ఆరోగ్యం పరిరక్షణే ఎన్డిఏ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, చికిత్స కోసం ఎవరూ ఆర్థిక ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నదని తెలిపారు. అవసరంలో ఉన్న ప్రతి ఒక్కరికీ ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా సహాయం అందేలా నిరంతరం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. లబ్ధిదారుల కుటుంబ సభ్యులు ఈ సందర్భంగా శాసనమండలి సభ్యులు కి, రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. తమ కష్ట సమయంలో ప్రభుత్వం అండగా నిలవడం ఎంతో ధైర్యాన్నిచ్చిందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బొజ్జ మైసూరా రెడ్డి, తాళ్ళపల్లి వేంకటేశ్వర రెడ్డి, జ్ఞానేశ్వర్ నాయుడు, ముచ్చుమర్రి మహేష్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.


PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS , 13-2-819-2 RAMBOW RESIDENCE , RTC BUS STAND ROAD, SRINIVASA NAGAR, ANANTAPURAM, ANDHRAPRADESH-515001, VIJ. ADDRESS : SHEETAL APARTMENT, TF2 DR NO : 30-2-15/IE VIJAYAWADA-10, EDITOR : M.IRSHAD BAIG, CELL : 918500425222 ( ASSOCIATE EDITOR -N.ARIF ALI )